



SHIVA SURYA TELUGU DAILY

# శివసూర్య

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక








కర్నూలు సంపుటి : 03, సంచిక : 333చీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/మంగళవారం - 11 - ఆగష్టు - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,


### మెడికో ప్రియాంక మృతి.. నిందితులను కఠినంగా శిక్షించాలన్న తెలంగాణ ప్రభుత్వం



రాజమండ్రిలో కారు ప్రమాదంలో గాయపడిన మెడికో ప్రియాంక మృతి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన తెలంగాణ

2లో

# రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి

## రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలి

- దివ్యమైన ఆధ్యాత్మిక వాతావరణంలో కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలి
- "రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి. కృష్ణా గోదావరి నదులు నిండుగా ప్రవహించాలి
- వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో ఈసారి వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది



హైదరాబాద్: రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలని దేవీదేవతలను వేడుకుంటూ ప్రభుత్వం నిర్వహించిన మహా వరుణయాగం వేదపండితుల మంత్రోచ్చారణలు, వైదిక క్రతువుల మధ్య శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో సంపూర్ణమైంది. నాగార్జునసాగర్‌లోని విజయ్ విహారం వద్ద కృష్ణా నది ఒడ్డున నిర్వహించిన ఈ పవిత్ర వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని మిగతా 2 లో



2లో

### తమిళ గీతానికే తొలి ప్రాధాన్యం: కేంద్రం ఆదేశాలపై విజయ్ ప్రభుత్వం సంచలన తీర్మానం

- తమిళనాడులో అధికారిక కార్యక్రమాలపై కీలక తీర్మానం
- ఇకపై మొదట రాష్ట్ర గీతం 'తమిళ తాయ్ వాళ్తు'నే ఆలపించాలి
- అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించిన ప్రభుత్వం
- తొలి స్థానం ఇవ్వడం తమ హక్కు అని స్పష్టం చేసిన సీఎం విజయ్
- కేంద్రం మార్గదర్శకాల నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్న తీర్మానం



### నాగార్జునసాగర్‌లో వైభవంగా ప్రారంభమైన 'మహా వరుణ యాగం' పాల్గొన్న మంత్రి ఉత్తమ్ దంపతులు

- విస్తారంగా వర్షాలు కురవాలని తెలంగాణ ప్రభుత్వం వరుణయాగం
- 108 మంది వేద పండితులు, రుత్వికుల ఆధ్వర్యంలో యాగం
- పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి

2లో

### 6 వేల కిలోమీటర్లు ప్రయాణించి చైనాను తాకిన ప్రచండ టైఫూన్ 'డాల్ఫిన్'...



2లో

**10 లక్షల మందికి పైగా తరలింపు**

తూర్పు చైనాను అతలాకుతలం చేస్తున్న డాల్ఫిన్ టైఫూన్

10 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

### 'ఆ పేరుతోనే తలనొప్పి'.. ప్రధాని మోదీని కడుపుబ్బా నవ్వించిన బాక్సర్ నరేందర్..!



2లో

**ప్రధాని మోదీని కలిసిన బాక్సర్ నరేందర్ బెర్వాల్**

2015 మిలిటరీ గేమ్స్ నాటి ఓ ఘటనను పంచుకున్న నరేందర్

పాక్ బాక్సర్‌ను ఓడించిన తర్వాత జరిగిన సరదా సంభాషణ

'నరేంద్ర' అనే పేరుపై పాక్ బాక్సర్ చేసిన ఫన్నీ కామెంట్

ఈ కథ విని ప్రధాని మోదీ పగలబడి నవ్విన వైనం



2లో

### ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు

- పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభలో కేటీఆర్
- దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి కేటీఆర్ నివాళి



2లో

### విద్యార్థుల నిరసనలపై అమిత్ షా మాట్లాడతారు.. పార్లమెంట్‌లో కేంద్రం హామీ

విద్యార్థులపై పోలీసుల చర్యపై పార్లమెంట్‌లో మాట్లాడనున్న అమిత్ షా

ఈ అంశంపై పూర్తిస్థాయి చర్చకు సిద్ధమైనట్లు ప్రభుత్వం ప్రకటన

ప్రతిపక్షాలు గందరగోళం చేయొద్దని రిజిజు విజ్ఞప్తి

జూన్ 20న ఢిల్లీలో విద్యార్థుల నిరసన

వారిపై పోలీసుల చర్యలను తీవ్రంగా తప్పుబట్టిన ప్రతిపక్షాలు

# నా రాజకీయ జీవితంలో ఇంత దౌర్భాగ్యపు పార్టీని చూడలేదు

## భూ కబ్జాదారుల పెత్తనానికి చరమగీతం పాడతామని హామీ

- కైకలూరులో భూ హక్కు పత్రాలు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- వైసీపీ ఒక గొడ్డలి పార్టీ అని, రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తోందని తీవ్ర విమర్శ
- గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను ఉపేక్షించేది లేదని, పోలీసులపై దాడులు సహించబోమని హెచ్చరిక
- ఆక్వా రైతులకు రూ.1.50కే విద్యుత్ అందిస్తామని, 10 ఎకరాల నిబంధన రద్దు చేశామని ప్రకటన



అమరావతి: రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అరాచకాలకు, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలకు శాశ్వతంగా చరమగీతం పాడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. దశాబ్దాలుగా నలుగుతున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో తాము పనిచేస్తుంటే, ప్రతిపక్ష వైసీపీ మాత్రం శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తోందని ఆయన మండిపడ్డారు. సోమవారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని మిగతా 2 లో



2లో

### పండుగల ముందు పసిడికి రెక్కలు.. భారీగా పెరిగిన ధరలు

- పండుగల సీజన్ ముందు భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు
- ఎంసీఎక్స్‌లో బంగారం ఫ్యూచర్స్ రూ.1,100కు పైగా పెరుగుదల
- వెండి ఫ్యూచర్స్ రూ.3,700కు పైగా ఎగబాకిన వైనం
- పెరిగిన కొనుగోళ్ల డిమాండ్, అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం
- ధరల పెరుగుదల కొనసాగవచ్చని మార్కెట్ నిపుణుల అంచనా



### 22-ఏ సమస్యకు తక్షణ పరిష్కారం.. 830 కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఊరట

వమైన భూ సమస్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణ పరిష్కారం చూపారు. సోమవారం ఆయన ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం పరిధిలోని కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమం కోసం విచ్చేశారు. ఈ సందర్భంగా, తమ భూములు 22-ఏ నిషేధిత జాబితాలో చేరడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు, మాజీ సైనికులు సీఎం దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే ఆ జాబితా నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, సోమవారం కలిదిండి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మిగతా 2 లో

# మీ గెలుపు భావితరాలకు స్ఫూర్తి.. కామన్వెల్త్ విజేతలతో ప్రధాని మోదీ

## గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ పతక విజేతలతో ప్రధాని మోదీ భేటీ

- మీ విజయాలు భావితరాలకు గొప్ప స్ఫూర్తి అని ప్రశంస
- రెజ్లింగ్, షూటింగ్ వంటివి లేకున్నా 39 పతకాలు సాధించిన భారత్
- బాక్సింగ్‌లో 7 స్వర్ణాలతో చరిత్ర సృష్టించిన భారత బాక్సర్లు
- జూడోలో తొలిసారి స్వర్ణాలు సాధించి చారిత్రాత్మక విజయం




ఢిల్లీ: గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 2026లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత పతక విజేతలను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. నిన్న తన నివాసంలో అథ్లెట్లతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన, వారి విజయాలు దేశానికి గర్వకారణమని, రాబోయే తరాలకు మిగతా 2 లో

### మీ గెలుపు భావితరాలకు స్ఫూర్తి..
## కామన్వెల్త్ విజేతలతో ప్రధాని మోదీ

ఢిల్లీ: గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 2026లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత పతక విజేతలను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. నిన్న తన నివాసంలో అథ్లెట్లతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన, వారి విజయాలు దేశానికి గర్వకారణమని, రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. ఈ విజయం కేవలం క్రీడాకారులది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ గేమ్స్‌లో భారత్ అద్భుత ప్రతిభ కనబరిచి, మొత్తం 39 పతకాలతో నాలుగో స్థానంలో నిలిచింది. ఇందులో 13 స్వర్ణాలు, 17 రజతాలు, 9 కాంస్య పతకాలు ఉన్నాయి. రెజ్లింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హాకీ, షూటింగ్ వంటి కీలక క్రీడాంశాలు ఈసారి లేకపోయినా, భారత అథ్లెట్లు ఈ స్థాయిలో రాణించడం విశేషం. ముఖ్యంగా పారా-అథ్లెట్ల ప్రదర్శనను ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "మీరు కేవలం పతకాల సంఖ్యను పెంచలేదు, యావత్ తరాన్ని సిద్ధం చేశారు. పాఠశాలలకు వెళ్లి మనం చెప్పే మాటల కన్నా, మీ పతకాలు పిల్లల్లో ఎక్కువ స్ఫూర్తిని నింపుతాయి" అని అన్నారు.

బాక్సింగ్, జూడోలో చారిత్రక విజయాలు

ఈ గేమ్స్‌లో భారత బాక్సర్లు సంచలనం సృష్టించారు. ఏకంగా 7 స్వర్ణాలు, 3 రజతాలు సాధించి సత్తా చాటారు. ముఖ్యంగా మహిళా బాక్సర్ల ప్రదర్శన అత్యుత్తమంగా నిలిచింది. భారత బాక్సర్ల వీడియోలు చూసి ప్రపంచ బాక్సర్లు ఇప్పుడు మనల్ని చూసి భయపడుతున్నారని మోదీ సరదాగా వ్యాఖ్యానించారు. అలాగే, జూడోలోనూ భారత్ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. అస్మితా దే, హర్ష్ సింగ్ స్వర్ణాలు గెలిచి కామన్వెల్త్ గేమ్స్ జూడోలో స్వర్ణం సాధించిన తొలి భారత మహిళ, పురుష అథ్లెట్లుగా రికార్డు సృష్టించారు. ఖేలో ఇండియా పథకం ద్వారా వచ్చిన ఈ క్రీడాకారులు దేశానికి గర్వకారణంగా నిలిచారని ప్రధాని అన్నారు. అథ్లెటిక్స్‌లోనూ గుల్వీర్ సింగ్ ఒకే గేమ్స్‌లో రెండు పతకాలు (10,000మీ రజతం, 5,000మీ కాంస్యం) సాధించిన తొలి భారతీయుడిగా చరిత్రకెక్కాడు.

మీరాబాయితో భావోద్వేగ క్షణాలు

ఈ సమావేశంలో వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చానుతో ప్రధాని మోదీ మాట్లాడిన సందర్భం భావోద్వేగంగా మారింది. తన కష్టాలను, పోడియంపై నిల్చున్నప్పుడు కలిగిన అనుభూతిని తలుచుకుని మీరాబాయి కంటతడి పెట్టారు. దీనికి స్పందించిన మోదీ.. "నీ కన్నీటి ప్రతి చుక్కా బంగారు పతకంతో సమానం" అని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ విజయాలు కొనసాగించాలని, మళ్లీ ఇక్కడే కలుద్దామని అథ్లెట్లకు ఆయన ధైర్యం చెప్పారు.

## రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి

హైదరాబాద్: రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలని దేవీదేవతలను వేడుకుంటూ ప్రభుత్వం నిర్వహించిన మహా వరుణయాగం వేదపండితుల మంత్రోచ్చారణలు, వైదిక క్రతువుల మధ్య శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో సంపూర్ణమైంది. నాగార్జునసాగర్‌లోని విజయ్ విహారం వద్ద కృష్ణా నది ఒడ్డున నిర్వహించిన ఈ పవిత్ర వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని రుత్వికుల మార్గదర్శకత్వంలో యాగక్రతువులను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్వికులతో 11 హోమగుండాలతో వరుణదేవుని అనుగ్రహాన్ని ఆకాంక్షిస్తూ వైదిక విధానంలో హోమక్రతువులు నిర్వహించారు. ఈ పవిత్ర యాగంలో మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. దివ్యమైన ఆధ్యాత్మిక వాతావరణంలో కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలన్న సంకల్పంతో ఈ వరుణ యాగం నిర్వహించామని తెలిపారు. భారతీయ సంస్కృతిలో వర్షాలు కురవాలని యాగాలు, యజ్ఞాలు, పూజలు నిర్వహించడం పూర్వీకుల నుంచి వస్తున్న ఆధ్యాత్మిక సంప్రదాయం. ఒకవైపు శాస్త్రీయ అంచనాలు, ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళ్తూనే వర్షం, వ్యవసాయం, ప్రకృతి, మానవ జీవితం పరస్పర సంబంధాన్ని ప్రతిబింబించే సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రకృతి అనుగ్రహించాలని వేడుకున్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో ఈసారి వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ మహా వరుణయాగాన్ని నిర్వహించింది. "రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి. కృష్ణా గోదావరి నదులు నిండుగా ప్రవహించాలి. శ్రీశైలం, నాగార్జునసాగర్ లతో పాటు అన్ని ప్రాజెక్టులు నిండాలి. రాష్ట్రంలోని ప్రతి చెరువు, ప్రతి కుంట జలకళతో కళకళలాడాలి. భూగర్భ జలాలు పెరగాలి. పంటలు పుష్కలంగా పండాలి. రైతుల ముఖాల్లో చిరునవ్వులు కనిపించాలి. రాష్ట్రం సస్యశ్యామలంగా, సుభిక్షంగా, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి" అని ముఖ్యమంత్రి గారు వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ పవిత్ర వరుణయాగ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీమతి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు శ్రీ కె.కేశవ రావు, శ్రీ పి. సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీ కె. జానారెడ్డి గారితో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మెడికో ప్రియాంక మృతి.. నిందితులను
## కఠినంగా శిక్షించాలన్న తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో గత వారం మాల్ వద్ద కారుతో ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన తెలంగాణ మెడికో కె. ప్రియాంక (28) చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను అత్యంత కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. ఇవాళ పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, గాంధీ ఆసుపత్రికి వెళ్లి ప్రియాంక కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా చూసేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడతారని ఆయన హామీ ఇచ్చారు.

అసలేం జరిగింది?

తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా, ఏక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన ప్రియాంక, రాజమహేంద్రవరంలోని జీఎస్ఎల్ మెడికల్ కాలేజీలో ఎండీ చదువుతున్నారు. ఈ నెల 3వ తేదీ రాత్రి, తన స్నేహితుడు ఉమేశ్‌తో కలిసి స్కూటీపై మాల్ నుంచి బయటకు వస్తుండగా ఈ ఘోరం జరిగింది. మద్యం మత్తులో ఉన్న సురవరపు దశవంత్, ఆండ్రూ ఎడ్వర్డ్స్ అనే ఇద్దరు వ్యక్తులు మాల్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో వారితో గొడవపడి, దాడి చేసి, అక్కడి నుంచి కారులో వేగంగా పారిపోయే ప్రయత్నంలో మాల్ గేటు వద్ద ఉన్న ప్రియాంక స్కూటీని మూడుసార్లు ఢీకొట్టారు.

ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రియాంకను మొదట స్థానిక ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆమెను వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించగా, నిన్న తుదిశ్వాస విడిచారు. ఆమె మృతదేహానికి గాంధీ ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి, అంత్యక్రియల నిమిత్తం స్వగ్రామానికి తరలించనున్నారు.

ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి, ప్రియాంక కుటుంబానికి రూ. 20 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. మొదట నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రియాంక మరణంతో ఇప్పుడు ఆ సెక్షన్‌ను హత్యా నేరంగా మార్చే అవకాశం ఉంది. నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని ప్రియాంక తండ్రి వెంకటేశ్ రాజమహేంద్రవరంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో నిందితులకు కఠిన శిక్ష పడితే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని మంత్రి శ్రీహరి అభిప్రాయపడ్డారు. ప్రియాంక కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

### పండుగల ముందు పసిడికి రెక్కలు..
## భారీగా పెరిగిన ధరలు

ఢిల్లీ: పండుగల సీజన్‌కు ముందు బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. పండుగ కొనుగోళ్లు ఊపందుకోవడం, అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు వెలువడటంతో ఇవాళ్టి ట్రేడింగ్‌లో ఈ విలువైన లోహాల ధరలు ఒక్కశాతం కంటే ఎక్కువగా లాభపడ్డాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో అక్టోబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా రూ.1,162 (0.76శాతం) పెరిగి, ఒక దశలో రూ.1,52,982 గరిష్ఠ స్థాయిని తాకింది. చివరికి రూ.1,080 పెరుగుదలతో రూ.1,52,900 వద్ద ట్రేడ్ అయింది. బంగారం కంటే వెండి ధర మరింత వేగంగా పెరిగింది. సెప్టెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ ఏకంగా 1.62శాతం అంటే రూ.3,755 పెరిగి రూ.2,35,221 ఇంట్రాడే గరిష్ఠానికి చేరింది. చివరికి రూ.3,427 లాభంతో రూ.2,34,893 వద్ద కొనసాగింది. పండుగ సీజన్ నేపథ్యంలో నగల కొనుగోళ్లు, పెట్టుబడుల డిమాండ్ పెరగడం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు, మార్కెట్లో కొత్తగా లాంగ్ పొజిషన్లు తీసుకోవడం కూడా ధరలకు మద్దతు ఇస్తున్నాయని వారు తెలిపారు. సమీప భవిష్యత్తులో ధరలలో కొంత అస్థిరత ఉన్నప్పటికీ, ఈ పెరుగుదల ధోరణి కొనసాగవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

### నాగార్జునసాగర్‌లో వైభవంగా ప్రారంభమైన
## 'మహా వరుణ యాగం': పాల్గొన్న మంత్రి ఉత్తమ్ దంపతులు



హైదరాబాద్: రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి, ప్రాజెక్టులన్నీ జలకళతో నిండాలని కాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్‌లోని విజయ్‌విహార్ ప్రాంగణంలో 'మహా వరుణ యాగం' ప్రారంభించింది. ఈ తెల్లవారుజామున నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి - పద్మావతి దంపతులు ఆదిపూజ నిర్వహించి యాగ క్రతువును శాస్త్రోక్తంగా ప్రారంభించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన 108 మంది వేద పండితులు, రుత్వికుల ఆధ్వర్యంలో 11 హోమగుండాలతో ఈ మహాయాగాన్ని నిర్వహిస్తున్నారు. ఈ యాగం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే పూర్ణాహుతి కార్యక్రమంతో ముగియనుండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హాజరై పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ క్రతువులో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖలతో పాటు స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. డ్యాములు, చెరువుల్లో నీటిమట్టాలు పెరిగి రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకుంది.

# నా రాజకీయ జీవితంలో ఇంత దౌర్భాగ్యపు పార్టీని చూడలేదు: సీఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అరాచకాలకు, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలకు శాశ్వతంగా చరమగీతం పాడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. దశాబ్దాలుగా నలుగుతున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో తాము పనిచేస్తుంటే, ప్రతిపక్ష వైసీపీ మాత్రం శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తోందని ఆయన మండిపడ్డారు. సోమవారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండిలో నిర్వహించిన భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రతిపక్షంపై నిప్పులు చెరిగారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రతి నెల 9వ తేదీన భూ సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించి, నేరుగా ప్రజల వద్దకే వచ్చి పట్టాలు అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఇప్పటివరకు 7,450 గ్రామాల్లో 32 లక్షల మందికి పైగా రైతులకు అత్యాధునిక భద్రతా ఫీచర్లతో, బ్లాక్‌చైన్ టెక్నాలజీతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు అందించామని వెల్లడించారు. గత ప్రభుత్వం తమకు ఇష్టం లేని వారి భూములను 22-ఏ జాబితాలో చేర్చి, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 41 వేల ఎకరాలను 22-ఏ నుంచి విముక్తి చేసి 25 వేల మంది రైతులకు న్యాయం చేసిందని తెలిపారు. కైకలూరులోనే సుమారు 2,838 ఎకరాలను 1,848 మంది రైతులకు అప్పగించామని చెప్పారు. "మీ భూమిపై మీకే హక్కు ఉండాలి. వేరేవాళ్ల పెత్తనం గానీ, వారి ఫొటోలు గానీ ఉండటానికి వీల్లేదు. ఈ సమస్యను పరిష్కరించే వరకు నేను నిద్రపోను," అని చంద్రబాబు స్పష్టం చేశారు.

గొడ్డలి పార్టీపై నిప్పులు

గతంలో తాను నక్సలిజం, ఫ్యాక్షనిజం, మత ఘర్షణలను ఉక్కుపాదంతో అణచివేశానని గుర్తుచేసిన చంద్రబాబు, ఇప్పుడు రాష్ట్రానికి "గొడ్డలి పార్టీ" రూపంలో కొత్త ముప్పు వచ్చిందని అన్నారు. "నా 48 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి దౌర్భాగ్యపు పార్టీని చూడలేదు. బాబాయ్‌ను గొడ్డలితో నరికి చంపి, ఆ నెపాన్ని నాపై వేయాలని చూశారు. 'నారాసుర రక్త చరిత్ర' అంటూ నాపైనే కథనాలు రాయించారు. నేను రౌడీలకు సింహస్వప్నం కానీ, నేను రౌడీయిజం చేయను. హత్య చేసినవాడు కూడా అదే విధంగా పోతాడనేది నా సిద్ధాంతం" అని ఉద్వేగంగా ప్రసంగించారు.

గత ఐదేళ్లలో గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్‌లు పెట్రేగిపోయాయని, ఇప్పుడు కూడా పోలీసులపై దాడులు చేస్తూ, రోడ్లపై విన్యాసాలు చేస్తూ శాంతిభద్రతలకు సవాల్ విసురుతున్నారని మండిపడ్డారు. శ్రీకాకుళంలో బందోబస్తుకు వెళ్లిన ఒక మహిళా పోలీస్ అధికారిణిపై వైసీపీ శ్రేణులు దాడి చేసి, అసభ్యంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు. "ప్రజలను కాపాడే పోలీసులకే రక్షణ లేకపోతే, రాష్ట్రంలోని ఆడబిడ్డల పరిస్థితి ఏంటి? ఇలాంటి అరాచకాలను చూస్తూ ఊరుకోవాలా?" అని ప్రశ్నించారు.

మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారిని అభినందించాల్సింది పోయి, నీట్ కుంభకోణంతో ముడిపెట్టి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని, దీనికి నిరసనగా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులే రోడ్లపైకి వచ్చి వైసీపీకి బుద్ధి చెప్పడం శుభపరిణామమని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే మా అజెండా

ఎన్డీయే ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్‌గా సూపర్ స్పీడ్‌తో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. ఆక్వా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం, జోన్, నాన్-జోన్, 10 ఎకరాల పరిమితి అనే తేడా లేకుండా అందరికీ యూనిట్ కరెంటును రూ.1.50కే అందిస్తామని, దీనికోసం రూ.1150 కోట్లు ఖర్చయినా వెనుకాడబోమని ప్రకటించారు. కైకలూరు నియోజకవర్గ తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.36 కోట్లు మంజూరు చేశామని, వీలైనంత త్వరగా సిమెంట్ రోడ్లు నిర్మించి శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

సభా వేదికపైనే వివిధ శాఖల అధికారుల పనితీరును ఐవీఆర్ఎస్ డేటా ఆధారంగా సమీక్షించడం ద్వారా పాలనలో పారదర్శకతకు, జవాబుదారీతనానికి పెద్దపీట వేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. బాగా పనిచేసిన వారిని అభినందించి, వెనుకబడిన వారిని హెచ్చరించారు. "నేను కష్టపడుతున్నాను, మీరు కూడా కష్టపడాలి. ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు" అని అధికారులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు.

చివరగా, "ఆగస్టు 15న 80వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ పేరుతో '...అనే నేను' అంటూ దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి పునరంకితమవుతామని సంకల్పం తీసుకోవాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### 22-ఏ సమస్యకు తక్షణ పరిష్కారం..
## 830 కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఊరట

అమరావతి: ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న తీవ్రమైన భూ సమస్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణ పరిష్కారం చూపారు. సోమవారం ఆయన ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం పరిధిలోని కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమం కోసం విచ్చేశారు. ఈ సందర్భంగా, తమ భూములు 22-ఏ నిషేధిత జాబితాలో చేరడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు, మాజీ సైనికులు సీఎం దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే ఆ జాబితా నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, సోమవారం కలిదిండి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. తమకు హక్కుగా సంక్రమించిన భూములను 22-ఏ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు చేసుకోలేక, అమ్ముకోలేక తీవ్రంగా నష్టపోతున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న చంద్రబాబు, ప్రజలకు మేలు చేసేలా అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. సీఎం ఆదేశాలతో ఉనికిలి, కలిదిండి, వైవాక గ్రామాలకు చెందిన 830 కుటుంబాలకు భారీ ఊరట లభించింది. వారికి సంబంధించిన 2,745 ఎకరాల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించే ప్రక్రియకు మార్గం సుగమమైంది. డీనోటిఫికేషన్ అధికారాలను ఆర్డీఓకు కల్పించాలని కూడా ఈ సందర్భంగా సీఎం సూచించారు. అనంతరం, సమస్య పరిష్కారానికి గుర్తుగా లబ్ధిదారులకు 1-బి అడంగల్ ప్రతులను చంద్రబాబు స్వయంగా అందజేశారు. దశాబ్దాలుగా నలుగుతున్న తమ సమస్యకు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు వెంటనే పరిష్కారం చూపడంతో రైతులు, బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 6 వేల కిలోమీటర్లు ప్రయాణించి చైనాను తాకిన ప్రచండ టైఫూన్ 'డాల్ఫిన్'...

ఢిల్లీ: ఈ ఏడాది చైనాను తాకిన అత్యంత శక్తివంతమైన టైఫూన్ 'డాల్ఫిన్' తూర్పు తీర ప్రాంతంలో ప్రళయం సృష్టిస్తోంది. ఆదివారం సాయంత్రం తీరం దాటిన ఈ టైఫూన్ కారణంగా భారీ వర్షాలు, వరదలు సంభవిస్తున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా అధికారులు 10 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. టైఫూన్ ప్రభావంతో రవాణా, పర్యాటక రంగాలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఆదివారం సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో జెజియాంగ్ ప్రావిన్స్‌లోని యుహువాన్ నగరం సమీపంలో డాల్ఫిన్ టైఫూన్ తీరాన్ని తాకింది. ఆ సమయంలో గంటకు 151 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీచాయి. గంట వ్యవధిలోనే సమీపంలోని వెన్‌జౌ నగరం వద్ద రెండోసారి తీరం దాటింది. దీంతో అధికారులు దేశంలోనే అత్యున్నత స్థాయి 'రెడ్ అలర్ట్' జారీ చేశారు. టైఫూన్ తీరం దాటినప్పటికీ, దాని ప్రభావం కొనసాగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు చేపట్టిన సహాయక చర్యలు మునుపెన్నడూ లేనంత భారీ స్థాయిలో ఉన్నాయి. ఒక్క వెన్‌జౌ నగరంలోనే 9 లక్షల మందిని, తైజౌలో 3.90 లక్షల మందిని, ఫుజియాన్ ప్రావిన్స్‌లో 1.67 లక్షల మందిని, షాంఘైలో 2.15 లక్షల మందికి పైగా ప్రజలను లోతట్టు ప్రాంతాల నుంచి ఖాళీ చేయించారు. ఒక్క వెన్‌జౌ నగరంలోనే 1,500 అత్యవసర పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. టైఫూన్ కారణంగా రవాణా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైంది. ఒక్క షాంఘైలోనే సుమారు 1,500 విమాన సర్వీసులు రద్దయ్యాయి. హ్యాంగ్‌జౌ విమానాశ్రయంలోనూ వందలాది విమానాలు నిలిచిపోయాయి. జెజియాంగ్ ప్రావిన్స్‌లో 686 రోడ్డు మార్గాలు, 658 రైలు సర్వీసులను నిలిపివేశారు. పోర్టులు, ఫెర్రీ సేవలు కూడా మూతపడ్డాయి. షాంఘైలోని ప్రఖ్యాత లెగోలాండ్ రిసార్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు. అలాగే, 234 ప్రధాన పర్యాటక కేంద్రాలను మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. దాదాపు 6,000 కిలోమీటర్లు ప్రయాణించి చైనాను తాకడం ఈ టైఫూన్ ప్రత్యేకత. జులై చివరిలో మార్షల్ దీవుల వద్ద ఏర్పడిన ఈ టైఫూన్, చైనాకు రాకముందు జపాన్‌లోని ఒకినావా, ఫిలిప్పీన్స్ దేశాలపై కూడా తన ప్రభావాన్ని చూపింది. సోమవారం నాటికి టైఫూన్ బలహీనపడినా, ఇది దేశంలోని లోతట్టు ప్రాంతాల వైపు కదులుతోంది. దీనివల్ల రాజధాని బీజింగ్‌తో సహా 10కి పైగా ప్రావిన్సులలో రాబోయే రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని జాతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బీజింగ్‌లో ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్ జారీ చేసి, వరద నియంత్రణ చర్యలు చేపట్టారు. నదులు, పర్వత ప్రాంతాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. జెజియాంగ్‌లో ఒక బాలుడు గల్లంతైనట్లు ప్రాథమిక సమాచారం ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం జరిగినట్లు అధికారిక ప్రకటన రాలేదు.

### హైదరాబాద్ వాసులకు గుడ్‌న్యూస్
## సులభం కానున్న బర్త్, డెత్ సర్టిఫికెట్ల జారీ

హైదరాబాద్: జనన, మరణ ధ్రువపత్రాల జారీలో జాప్యాన్ని నివారించి, ఆ ప్రక్రియను మరింత సరళతరం చేసేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) సిద్ధమవుతోంది. నగరవాసుల సౌకర్యార్థం 'సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్' (సీఆర్ఎస్) పేరుతో సరికొత్త ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తోంది. దీని ద్వారా ప్రజలు ఆన్‌లైన్‌లోనే జనన, మరణాలను సులువుగా నమోదు చేసుకుని, వేగంగా ధ్రువపత్రాలను పొందే వీలుంటుంది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఇటీవల అధికారులతో ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు. జనన, మరణాల నమోదు, సకాలంలో ధ్రువపత్రాల జారీ అనేది జీహెచ్ఎంసీ ప్రాథమిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. రాబోయే కొత్త పోర్టల్ పనితీరుతో పాటు జనన, మరణాల నమోదు చట్టంపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ నూతన డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల పార్లమెంట్ ఆమోదించి, రాష్ట్రపతి సంతకంతో అమల్లోకి వచ్చిన జనన, మరణాల నమోదు (సవరణ) చట్టం-2026 నేపథ్యంలో జీహెచ్ఎంసీ తీసుకున్న ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. నూతన చట్టం ప్రకారం, జనన లేదా మరణాల నమోదులో జాప్యం జరిగితే కఠినమైన నిబంధనలు వర్తిస్తాయి. ఒకటి నుంచి రెండేళ్లలోపు జాప్యం జరిగితే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటితే మాత్రం ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నుంచి మాత్రమే ఉత్తర్వులు పొందాల్సి ఉంటుంది. ఈ కఠిన నిబంధనల దృష్ట్యా, పౌరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడటంలో జీహెచ్ఎంసీ ప్రవేశపెట్టనున్న 'సీఆర్ఎస్' పోర్టల్ కీలక పాత్ర పోషించనుంది.

### లండన్ లో మంత్రి నారాయణ బృందం..
## ఐకానిక్ భవనాల తుది డిజైన్లపై కీలక చర్చలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మించనున్న ఐకానిక్ భవనాల తుది డిజైన్లపై స్పష్టతనిచ్చేందుకు ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం లండన్‌లో పర్యటిస్తోంది. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం (సెక్రటేరియట్) టవర్ల వెలుపలి డిజైన్ల ముసాయిదాను ఖరారు చేయడంపై ఆర్కిటెక్ట్‌లు, ప్రముఖ కన్సల్టెన్సీ ప్రతినిధులతో మంత్రి నారాయణ కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఐకానిక్ భవనాల డిజైన్లు రూపొందించిన నార్మన్ అండ్ ఫోస్టర్స్, హాఫీజ్ కాంట్రాక్టర్స్, బ్యూరో హాపోల్డ్ కన్సల్టెన్సీ, ఎల్ అండ్ టీ సంస్థల ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ముఖ్యంగా అసెంబ్లీ భవనం పైభాగంలో నిర్మించే ఎత్తైన టవర్ డిజైన్‌పై ప్రధానంగా చర్చ జరగనుంది. అమరావతి నగరాన్ని వీక్షించేలా దీనిని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. మంత్రి నారాయణతో పాటు సీఆర్డీయే కమిషనర్ విజయరామరాజు, అడిషనల్ కమిషనర్ అభిషేక్ కుమార్, చీఫ్ ఇంజినీర్లు ఈ లండన్ పర్యటనలో పాల్గొన్నారు.

### ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడ
## పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభలో కేటీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో సోమవారం నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేటలో నిర్మించనున్న మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెట్టనున్నట్లు కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని అగ్రభాగాన నిలిచి నడిపించిన గొప్ప నాయకుడు పెద్ది అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "ఎంతకాలం జీవించామన్నది ముఖ్యం కాదు, ఎలా జీవించామన్నదే ప్రధానం. పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక్క పర్యాయం ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసేలా పనిచేశారు" అని వ్యాఖ్యానించారు. ఆయన అంత్యక్రియలకు పోటెత్తిన అశేష జనవాహిని, ప్రజల్లో ఆయనకు ఉన్న గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న సుదర్శన్ రెడ్డి, జులై 31న గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన గతంలో జడ్పీటీసీ సభ్యుడిగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా సేవలందించడంతో పాటు, 2018-2023 మధ్య కాలంలో నర్సంపేట ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించారు. కాగా, నిన్న ఆదివారం నాడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్రమంలో పార్టీ తరఫున ప్రకటించిన రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇందులో సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లల పేరున ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున, ఆయన తల్లి సంక్షేమం కోసం రూ. 25 లక్షలను కేటాయించారు.

### తమిళ గీతానికే తొలి ప్రాధాన్యం: కేంద్రం ఆదేశాలపై
## విజయ్ ప్రభుత్వం సంచలన తీర్మానం

తమిళనాడు: తమిళనాడులోని అన్ని అధికారిక కార్యక్రమాల్లో ఇకపై రాష్ట్ర గీతం 'తమిళ తాయ్ వాళ్తు'కే ప్రథమ ప్రాధాన్యం లభించనుంది. కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించడాన్ని తప్పనిసరి చేస్తూ సోమవారం తమిళనాడు శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. రాష్ట్రంలోని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు అన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఈ నిబంధన వర్తిస్తుంది. ముఖ్యమంత్రి విజయ్ సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, డీఎంకే, అన్నాడీఎంకే, కాంగ్రెస్‌తో సహా అన్ని రాజకీయ పార్టీలు దీనికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. స్పీకర్ జె.సి.డి. ప్రభాకర్ వాయిస్ ఓటు ద్వారా ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ, తమిళ భాష తమ రాష్ట్రానికి ప్రాణనాడి, భావోద్వేగం, అస్తిత్వమని అభివర్ణించారు. "తమిళం మన గర్వం, తమిళం మన శక్తి. 'తమిళం' అన్న పదం యావత్ తమిళనాడును ఏకతాటిపైకి తెస్తుంది. తమిళ తాయ్ వాళ్తుకు రాష్ట్రంలో ప్రథమ స్థానం ఉండాలి, దానికి అగ్రపీఠం వేయడం మా హక్కు" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర భాషా, సాంస్కృతిక హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, తమిళ భాషాభిమానం దేశభక్తి పరస్పర విరుద్ధం కావని ఆయన పేర్కొన్నారు. అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గీతానికి ముందు జాతీయ గేయం 'వందేమాతరం' ఆలపించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక సూచన చేసింది. రాష్ట్ర గీతంతో పాటు జాతీయ గీతం లేదా గేయం ఆలపించాల్సి వస్తే, జాతీయ గేయానికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తమిళనాడు ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర సాంస్కృతిక మూలాలను పరిరక్షించేందుకు ఈ తీర్మానం చేశామని, ఇది రాజ్యాంగం కల్పించిన భాషా, సాంస్కృతిక హక్కులకు అనుగుణంగానే ఉందని ప్రభుత్వం వివరించింది. ఈ నూతన తీర్మానంతో, కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతం, ముగింపులో జాతీయ గీతం ఆలపించే సంప్రదాయం ఇకపై చట్టబద్ధంగా అమలుకానుంది.

### విద్యార్థుల నిరసనలపై అమిత్ షా మాట్లాడతారు..
## పార్లమెంట్‌లో కేంద్రం హామీ

ఢిల్లీ: ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల చర్యలపై పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా సమాధానం ఇవ్వనున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం పూర్తిస్థాయి చర్చకు సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సోమవారం ప్రకటించారు. దీంతో కొన్నిరోజులుగా కొనసాగుతున్న పార్లమెంట్ ప్రతిష్ఠంభనకు తెరపడే అవకాశం కనిపిస్తోంది. విద్యార్థుల ఆందోళనకు సంబంధించిన అన్ని అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రిజిజు తెలిపారు. ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశానికీ ప్రభుత్వం సమాధానం ఇస్తుందని చెప్పారు. ముఖ్యంగా హోంమంత్రి అమిత్ షా సభలో ఈ అంశంపై స్పందిస్తారని స్పష్టం చేశారు. అయితే అమిత్ షా ప్రకటన సమయంలో ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించకూడదని రిజిజు కోరారు. హోంమంత్రి సమాధానాన్ని పూర్తిగా వినాలని సూచించారు. చర్చ మొదలైన తర్వాత ప్రతి అంశంపైనా విస్తృతంగా మాట్లాడవచ్చని చెప్పారు. జూన్ 20న ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల నిరసనపై పోలీసులు తీసుకున్న చర్యలను ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. విద్యార్థులపై పోలీసులు అతిగా వ్యవహరించారని ఆరోపిస్తున్నాయి. పెల్లెట్ గన్స్ వాడినట్లు వచ్చిన వార్తలపైనా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ చర్యలు అమిత్ షా ఆదేశాలతో జరిగాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అమిత్ షా నుంచి సమాధానం కోరుతూ ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ, రాజ్యసభలో వరుసగా నిరసనలు చేపడుతున్నారు. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే నినాదాలతో కార్యకలాపాలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. పార్లమెంట్ గేట్ల వద్ద కూడా ప్రతిపక్షాల నిరసనలు కొనసాగుతున్నాయి.

### 'ఆ పేరుతోనే తలనొప్పి'.. ప్రధాని మోదీని
## కడుపుబ్బా నవ్వించిన బాక్సర్ నరేందర్..!

ఢిల్లీ: క్రీడారంగంలో మైదానంలో జరిగే పోటీలే కాదు, మైదానం బయట జరిగే కొన్ని సంఘటనలు కూడా దశాబ్దాల పాటు గుర్తుండిపోతాయి. అలాంటి ఓ సరదా సంఘటనను భారత బాక్సర్ నరేందర్ బెర్వాల్, ప్రధాని నరేంద్ర మోదీతో పంచుకున్నారు. కామన్వెల్త్ గేమ్స్‌లో రజత పతకం గెలిచిన క్రీడాకారులను అభినందించేందుకు ప్రధాని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఆసక్తికర సంభాషణ జరిగింది. నరేందర్ చెప్పిన కథ విని ప్రధాని మోదీ సైతం పగలబడి నవ్వారు. 2015లో జరిగిన వరల్డ్ మిలిటరీ గేమ్స్‌లో తన తొలి బౌట్ పాకిస్థాన్ బాక్సర్‌తో జరిగిందని నరేందర్ గుర్తుచేసుకున్నారు. అది మిలిటరీ గేమ్స్ కావడం, ఇరు దేశాల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు ఉండటంతో.. పాకిస్థాన్‌పై ఎట్టిపరిస్థితుల్లోనూ ఓడిపోవద్దని తనకు సైనిక అధికారుల నుంచి ఫోన్లు వచ్చాయని ఆయన వెల్లడించారు. ఆ మ్యాచ్‌లో తాను 4-1, 3-2 తేడాతో గెలిచానని, అయితే ఇద్దరికీ గాయాలయ్యాయని తెలిపారు. దీంతో కుట్లు వేయించుకోవడానికి ఇద్దరూ కలిసి ఆసుపత్రికి వెళ్లినట్లు చెప్పారు. ఆసుపత్రిలో జరిగిన సంభాషణను నరేందర్ వివరిస్తూ, "2014లో మీరు (మోదీ) తొలిసారి ప్రధాని అయ్యారు. మాతో ఉన్న ఆర్మీ కోచ్ పేరు నరేంద్ర రాణా. నా పేరు నరేందర్. ఈ విషయాలను గమనించిన పాక్ బాక్సర్ నా దగ్గరకు వచ్చి 'సోదరా, ఒక మాట చెప్పనా?' అని అడిగాడు. చెప్పమని అన్నాను" అని తెలిపారు. అప్పుడు ఆ పాక్ బాక్సర్.. "నీ పేరు నరేందర్, నీ కోచ్ పేరు నరేందర్, మీ ప్రధాని పేరు కూడా నరేంద్ర. నాకు ఈ నరేంద్ర అనే పేరు వింటేనే ద్వేషం వచ్చేస్తోంది" అని అన్నాడని నరేందర్ చెప్పగానే ప్రధాని మోదీ ఒక్కసారిగా పగలబడి నవ్వారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ పలువురు క్రీడాకారులతో ప్రత్యేకంగా మాట్లాడి, భారత క్రీడారంగానికి వారు అందిస్తున్న సేవలను అభినందించారు.

## రజక ఈరమ్మ చావుకు
## కారణమైన వారిని తక్షణమే అరెస్టు చేయాలి..!



హొళగుంద శివసూర్య న్యూస్ : ఆగస్టు 10 హోళగుంద గ్రామ రజక సంఘంలో ఆధ్వర్యంలో గోనెగండ్ల రజక ఈరమ్మ చావుకు కారకులైన ఎమ్మార్వో, విఆర్వో, సర్వేర్ గారిని వెంటనే సస్పెండ్ చేయాలని అలాగే చావుకు కారణం ఆయన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది గోనెగండ్ల గ్రామంలో రజక ఈరమ్మ 1962 నుండి భూమి సాగు చేస్తున్నది ఈ మధ్యలో భూ సర్వేలో భాగంగా గొల్ల సంజన్న కుమారులకు ఆన్ లైన్ లో ఎక్కించడం జరిగింది, అదేవిధంగా ఈరమ్మ పొలంలోకి ట్రాక్టర్ తో దున్నడానికి పోయినారు దీనిని అడ్డగించడానికి పోయిన రజక ఈరమ్మను ఒసేయ్ చాకలి దాన మాకే అడ్డం వస్తావా నిన్ను చంపుతాం లేకపోతే చచ్చిపో అని పురుగుల మందు డబ్బాని విసిరి వేయడం జరిగింది, ఆమె అదే పురుగుల మీద డబ్బును తీసుకొని మందు తాగడం జరిగింది ఐదు రోజులపాటు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంటూ చనిపోవడం జరిగింది కావున ఈరమ్మ చావుకు కారకులైన వీఆర్వో సర్వేర్ గారిని సస్పెండ్ చేయాలని అలాగే వారికుమారులను అరెస్టు చేయాలని అదేవిధంగా ఈ భూమి ఇప్పటికే కోర్టులో ఉంది అయినా అధికారులు రాజకీయ నాయకుల కు తలవగ్గి ఈరమ్మ భూమిని ఆన్లైన్ చేయడం జరిగింది కావున ఇప్పటికైనా ఈరమ్మ భూమిని ఈరమ్మకి ఇవ్వాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని వారు అన్నారు అలాగే ఈరమ్మ కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలి ఈరమ్మ చావుకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కురుకుంద నాగరాజ్, శేకన్న మంగయ్య,శ్రీఅఎలక్ష్మన్న,కరెంటు లక్ష్మన్న క్లబ్ఈరన్న,నాగేంద్ర,ఈరన్న సీఐటీయూ నాగరాజు, ఎలెక్ట్రిషన్ మల్లి, హనుమేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## డోర్ టు డోర్ డ్రామా ఆపండి: సమస్యలున్న
## చోట్లకు వెళ్లే ధైర్యం లేదు - బాలనాగిరెడ్డి కూటమిపై ఫైర్

### డీఎస్సీ అక్రమాలపై మంత్రాలయంలో వైసీపీ ధర్నా దద్దరిల్లింది




మంత్రాలయం, శివసూర్య ,ఆగస్టు 10:మంత్రాలయం:డీఎస్సీ నియామకాల్లో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో వందలాది బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు.భారత్ పెట్రోల్ బంక్ నుండి రాఘవేంద్ర కూడలి వరకు



నాలుగు మండలాల నుండి తరలివచ్చిన వందలాది కార్యకర్తలు సీబీఐ విచారణ జరిపించాలని,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని నినాదాలు చేశారు.అనంతరం రాఘవేంద్ర కూడలిలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డీఎస్సీలో అక్రమాలకు పాల్పడి అసలైన అభ్యర్థులకు అన్యాయం చేసిందన్నారు.టీడీపీ “డోర్ టు డోర్” కార్యక్రమంపై విరుచుకుపడ్డారు.సమస్యలు లేని కాలనీలకే వెళ్లి సంక్షేమం గురించి అడుగుతున్నారని,సమస్యలున్న చోట్లకు వెళ్లే ధైర్యం లేదని మండిపడ్డారు.గతంలో వైసీపీ “గడపగడపకు”తో ప్రతి ఇంటి సమస్యలు తెలుసుకున్నామని గుర్తు చేశారు.వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు మాట్లాడుతూ లోకేష్ రాజీనామా చేయకుంటే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపమని,ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు.

## కేసులకు భయపడొద్దు,
## పార్టీతో పాటు నేనున్నా: బాలనాగిరెడ్డి కార్యకర్తలకు భరోసా



మంత్రాలయం, శివ సూర్య,ఆగస్టు 10:మంత్రాలయం:కేసులకు భయపడవద్దని,వైసీపీ పార్టీతో పాటు తాను కూడా ఎల్లప్పుడూ అండగా ఉంటానని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.మాజీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తమ్ముడు ప్రాణేశ్ జైలు నుంచి బెయిల్‌పై వచ్చిన సందర్భంగా ఆయన ఇంటికి వెళ్లి కలిశారు.ధైర్యంగా ఉండాలని,కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అలాగే మంత్రాలయం శ్రీ మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థ స్వామీజీ పూర్వ ఆశ్రమ తండ్రి,రాష్ట్రపతి అవార్డు గ్రహీత గిరిరాజాచారి స్వామిని



వ రామర్శించారు. అనంతరం మంత్రాలయం మండల కేంద్రంలోని వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. మంత్రాలయం ఎంపీటీసీ వెంకటేష్ శెట్టి తండ్రి అనారోగ్యానికి గురికావడంతో వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య వివరాలు తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు.అలాగే మంత్రాలయం వైసీపీ సీనియర్ నాయకుడు జనార్దన్ రెడ్డి తండ్రి వీరారెడ్డి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.కష్టంలో ఉన్న కార్యకర్తలకు వైసీపీ పార్టీతో పాటు తాను కూడా అండగా ఉంటానని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి స్పష్టం చేశారు.

### అణచివేతకు భయపడేది లేదు
## జైల్ భరోలో పాల్గొన్న కామ్రేడ్లను పోలీస్ స్టేషన్ కు తరలింపు



మంత్రాలయం ,శివ సూర్య, ఆగస్టు 10:మంత్రాలయం:కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, రైతు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దేశవ్యాప్త “జైల్ భరో” నిరసనల పిలుపులో భాగంగా మంత్రాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాస్తారోకో, ర్యాలీ నిర్వహించారు.అన్ని కార్మిక, రైతు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద రాస్తారోకో




చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి రాఘవేంద్ర కూడలి వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని, కర్నూలు జిల్లాను కరువు మండలంగా ప్రకటించాలని నినాదాలు చేశారు.ప్రధానమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తున్న సమయంలో పోలీసులు జోక్యం చేసుకున్నారు.శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న కార్మిక, రైతు సంఘాల ఐక్యవేదిక నాయకులను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.మునెప్ప, సిఐటియు మండల నాయకులు జయరాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.రాజు, సహాయ కార్యదర్శి కేశవ్, మండల అధ్యక్షుడు కే.చిన్న, పట్టణ అధ్యక్షుడు చిన్న రాజు, బోయాజ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తామస్, రైతు సంఘం నాయకులు తిక్కన్న, గాబ్రియేలు, కార్మిక సంఘం నాయకులు మస్తాన్, లక్ష్మన్న, ప్రాణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, పిల్లల రక్షణపై
## బుదురు లో అవగాహన కార్యక్రమం



మంత్రాలయం, శివ సూర్య ,ఆగస్టు 10:మంత్రాలయం:గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, మహిళలపై నేరాలపై అవగాహన కల్పించేందుకు మంత్రాలయం ఎస్సై మల్లికార్జున తన సిబ్బందితో కలిసి బుదూరు గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామస్థులకు సైబర్ నేరాల గురించి, అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, ఓటిపి లు షేర్ చేయవద్దని అవగాహన కల్పించారు. ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు, ఫిర్యాదుల నమోదు విధానం గురించి వివరించారు.బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాలికల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.మహిళలకు సంబంధించిన వేధింపులు, గృహహింస సమస్యలపై పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని, దిశ యాప్, 100, 181 హెల్ప్ లైన్ నెంబర్లను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జునతో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ఎల్లార్తి శ్రీ లక్ష్మమ్మ-- కొలపురమ్మ ఆలయానికి
## రూ.50000 వేల విరాళం అందించిన ఈబీజీ గోవింద్ గౌడ్



హొళగుంద శివ సూర్య న్యూస్ ఆగస్టు 10 :మండలం పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో ఈ నెల 26వ తేదీన శ్రీ లక్ష్మమ్మ--శ్రీ కొలపురమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రతిష్ఠా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఎల్లార్తి గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ఈబీజీ గోవింద్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దల ఆహ్వానాన్ని స్వీకరించిన ఈబీజీ గోవింద్ గౌడ్ గారు, ఎల్లార్తి గ్రామంలో శ్రీ లక్ష్మీమమ్మ--శ్రీ కొలపురమ్మ ఆలయ నిర్మాణం కోసం తనవంతు సహాయంగా రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. టీడీపీ యువ నాయకులు శ్రీ ఈబీజీ రాజేంద్ర గౌడ్ గారు కూడా ఈ కార్యక్రమానికి తమ సహకారాన్ని



అందించారు.ఆలయ నిర్మాణం వంటి పవిత్రమైన కార్యక్రమాలకు అండగా నిలిచి, గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు గౌరవం చాటిన ఈబీజీ గోవింద్ గౌడ్ గారు, ఈబీజీ రాజేంద్ర గౌడ్ గారికి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీమమ్మ--శ్రీ కొలపురమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఈబీజీ గోవింద్ గౌడ్ గారు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ నెల 26న జరిగే ప్రతిష్ఠా మహోత్సవాన్ని గ్రామ ప్రజలందరి సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శేషి రెడ్డి గారు, నాగరాజ్ గౌడ గారు, ధన్నప్ప, సర్దార్, భంధాప,మలేషప్ప, నాగేష్పా, మహదేవప్ప, పూజారి కుమార్, మహేష్, ఎల్లార్తి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## శ్రీమఠం పీఠాధిపతి సుబుధేంద్ర
## తీర్థ స్వామీజీ 14వ చాతుర్మాస దీక్ష చేపట్టారు



మంత్రాలయం ,శివ సూర్య, ఆగస్టు 10:మంత్రాలయం:శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థ స్వామీజీ 14వ చాతుర్మాస దీక్ష చేపట్టారు.ఆగస్టు10 నుండి సెప్టెంబర్26 వరకు స్వామీజీ చాతుర్మాస దీక్షలో ఉంటారని మఠం అధికారులు తెలిపారు.ఈ పవిత్ర సందర్భంగా స్వామీజీ సంప్రదాయ దీక్షా పూజలు నిర్వహించారు.శ్రీ రాఘవేంద్ర స్వాముల వారికి,శ్రీ వాదీంద్ర తీర్థులకు,సర్వ బృందావనాలకు ప్రత్యేక పూజలు చేశారు.చాలా మంది భక్తులు పాల్గొని దీక్ష ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.చాతుర్మాస దీక్ష ముగిసే వరకు మఠంలో ధార్మిక కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా జరుగుతాయని మఠం అధికారులు ఎస్కే శ్రీనివాసరావు,ఏవో మాధవ శెట్టి,వెంకటేష్ జోషి తెలిపారు.చాతుర్మాస దీక్షలో పీఠాధిపతిబిఒకే చోట ఉండి ఆధ్యాత్మిక సాధన,ప్రవచనాలు,పూజలు చేసే జపం,తపం,ధర్మ ప్రబోధనలు చేస్తారు.భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేసి మఠం ధర్మ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

## ఇది మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వం!
## - డీఎస్సీ ఉద్యోగాలు అమ్ముకోవడం దుర్మార్గం!
## - డీఎస్సీ ఉద్యోగాలు డబ్బులకు ఇస్తే.. పరీక్షలెందుకు?

- ప్రజలు, రైతులు, విద్యార్థులు, మహిళలకు అన్యాయం చేసిన ప్రభుత్వం...

- వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్



ఆదోని, శివసూర్య, ఆగస్టు 10:ఆదోని నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగిన డీఎస్సీ పై నిరసన కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి శశికళ కృష్ణమోహన్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షలు కోసం రైతు కుటుంబానికి చెందిన విద్యార్థులు శిక్షణ పొంది వారి తల్లిదండ్రులు అప్పులు చేసి విద్యార్థులను చదివిస్తే.. అనంతరం డీఎస్సీ పరీక్షలు వ్రాసి కోటి ఆశాలతో ఉన్న విద్యార్థులు, డీఎస్సీ ఉద్యోగాలను ఈ




కూటమి ప్రభుత్వం అమ్ముకోవడం దుర్మార్గమైన చర్యని ఆమె అభిప్రాయపడ్డారు, విద్యార్థులకు వివిధ కోటాల కింద ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్న మహిళా కోట, దివ్యాంగుల కోట, స్పోర్ట్స్ కోట ఇలా అనేక కోటాలలో ఉద్యోగాలు కల్పన ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం డిఎస్సీ ఉద్యోగాలను డబ్బులకు అమ్ముకోవడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు ఈ శిక్షణలు ఎందుకు, డిఎస్సి పరీక్షలు ఎందుకని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు, కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించకూడదని, ధర్నాలు చేయకూడదని, అనడానికి మీరెవరు అని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రతి పౌరుని హక్కు అని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు, డీఎస్సీ ఉద్యోగాలు అమ్ముకున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దగ్గర తగిన ఆధారాలు రుజువులు ఉన్నాయని ఆమె తెలియజేశారు, గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు ఉద్యోగాలు లేవు కానీ అటెండర్లకు ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, గోల్డ్ మెడల్ విద్యార్థుల కంటే స్పోర్ట్స్ కోట విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయని ఆమె తెలిపారు, కూటమి ప్రభుత్వం అందరినీ ముంచిన ఈ కూటమి ప్రభుత్వమేనని తెలియజేశారు, ప్రతి ఒక్కరిని ముంచిన ప్రభుత్వం ఇదేనని నిరుద్యోగ భృతి లేదు, మహిళలకు 1500 అందడమే లేదు, 50 ఏళ్లు దాటిన వారికి పింఛనన్నారు ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు, ఇది మంచి ప్రభుత్వం కాదు ముంచే ప్రభుత్వమని ఆమె ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు, జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు రైతులకు విద్యార్థులకు అన్ని రకాల వసతులు అన్ని రకాల పథకాలు నేరుగా ఇంటివద్దకే చేర్చిన ఘనత తమ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే దక్కిందని ఆమె తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు ఖజాభాష గారిని రివోక్
## చేయకూడదు........విద్యార్థి సంఘంల డిమాండ్

### జిల్లా విద్య శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించిన నాయకులు




ఎమ్మిగనూరు,శివసూర్య, ఆగస్టు 10:విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్ యాజమాన్యం దుబారి ఖాజాభాష గారిని ఉపాధ్యాయుడి గా విధులు నిర్వహిస్తూ ప్రవేట్ కోచింగ్ సెంటర్ ను నిర్వహిస్తున్నాడు అని ఖాఖీ×,బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి, యువజన సమాఖ్య నాయకులుఉదయ్ , శేఖర్ నాయుడు చేసినా ఫిర్యాదుకు 06/06/2026 న విధుల నుంచి 6 నెలలు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది విద్యార్థి సంఘాల నాయకులు 01/06/2026 న నవోదయ కోచింగ్ సెంటర్లు బాలల హక్కులకు భంగం కలుగుతుందని మూడవ తరగతి నాలుగవ తరగతి 5వ తరగతి విద్యార్థులను దాదాపు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు క్లాసుల పేరుతో మానసికంగా ఒత్తిడికి గురి చేస్తా ఉన్నారని ర్యాంకుల కోసం నవోదయ సీట్ల కోసం బాలలకు అధికమైన మానసిక శ్రమను కలిగిస్తున్నారని హాస్టల్లో విద్యార్థులకు ఉండవలసిన సరైన మౌలిక వసతులు కల్పించకుండా భోజన వసతి లో కూడా విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించకుండా, విద్యార్థులు అనారోగ్యానికి గురైతే ఆర్ఎంపీలే దిక్కు అని విద్యార్థులకు చిన్న గాయాలైన ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్ప కనీసం యాజమాన్యాలకు చెప్పుకునే అవకాశం కూడా విద్యార్థులకు లేదని కోచింగ్ సెంటర్లు పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని గత నెల రోజుల క్రితం ఓ కోచింగ్ సెంటర్ నందు మానసిక ఒత్తిడిని భరించలేక తల్లిదండ్రులను వదిలి ఉండలేక నిశాంత్ అనే విద్యార్థి నాలుగు అంతస్తుల బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు వీటన్నిటిపై విద్యార్థి సంఘాలు ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమిషనర్ గౌరవ ీా.ఎ.ా.సూర్యనారాయణ రావు గారికి స్వయంగా ఫిర్యాదు చేయగా బాలల హక్కుల కమిషనర్ గౌరవ విద్యాశాఖ కమిషనర్ గారికి, జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా ఎస్పీ గారికి, నవోదయ విద్యాలయ డిప్యూటీ కమిషనర్ గారికి నోటీసులు పంపి సమగ్రంగా విచారణ చేసి ఆరోపణను రుజువైతే తక్షణమే ఖీ×= నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది దీనిపై ఎంక్వయిరీ కి ఇన్చార్జి డిఎస్పి ఎమ్మిగనూర్ కు నోటీసులు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తుంది. కావున ఎంక్వయిరీ పూర్తయ్యేంతవరకు దుబారి ఖాజాభాష గారిని తిరిగి విధుల్లోకి రీవోక్ చేయకూడదు అని రీవోక్ చేస్తే ఎంక్వయిరీపై ప్రభావం చూపే అవకాశం ఉందని వీటన్నిటిపై సమగ్రంగా ఎంక్వయిరీ నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి గారికి వినతి పత్రం అందజేశారు , మరియు ఈ నవోదయ కోచింగ్ సెంటర్ లపై త్వరలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు .

## మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట చరిత్రలో నిలిచేలా రెండేళ్లలో అభివృద్ధి:

టీడీపీ మైనార్టీ మండల అధ్యక్షులు ముల్లా మోయిన్



హొళగుంద, శివసూర్య, అగస్ట్ 10:మైనార్టీల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. విద్య, ఉపాధి, సామాజిక భద్రత, నైపుణ్యాభివృద్ధి, హజ్ సేవలు, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ వంటి అన్ని రంగాల్లో మైనార్టీలకు అండగా నిలుస్తూ గత రెండేళ్లలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం అభినందనీయమని టీడీపీ మైనార్టీ మండల అధ్యక్షులు ముల్లా మోయిన్ గారు అన్నారు. 2024–25 నుంచి 2026–27 మధ్యకాలంలో మైనార్టీ సంక్షేమానికి రూ. 16,147.23 కోట్ల భారీ కేటాయింపులు చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం మైనార్టీల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకుందని ఆయన పేర్కొన్నారు. అందులో ఇప్పటికే రూ. 9,759.70 కోట్లకు పైగా నిధులను ఖర్చు చేసి, మైనార్టీ కుటుంబాల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు, యువతకు ఉపాధి అవకాశాలు, సామాజిక భద్రత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా సుమారు 3.38 లక్షల మంది లబ్ధి పొందడం, 67,852 మంది విద్యార్థులకు విద్యా సహాయం అందించడం, 10,543 మంది యువతకు నైపుణ్య శిక్షణ అందించడం, 1,500 వక్ఫ్ ఆస్తుల సర్వేలు పూర్తి చేయడం వంటి చర్యలు మైనార్టీల అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమన్నారు. అదేవిధంగా జజుణవీ ద్వారా డిజిటల్ విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హజ్ యాత్రికులకు మెరుగైన సేవలు, మైనార్టీ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఉర్దూ భాషా పరిరక్షణతో పాటు ఉర్దూ అకాడమీ ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. "విద్య -- ఉపాధి -- సామాజిక భద్రత -- గౌరవం" అనే లక్ష్యంతో మైనార్టీలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడతాయని ముల్లా మోయిన్ గారు తెలిపారు. 'స్వర్ణాంధ్రప్రదేశ్--2047' లక్ష్య సాధనలో మైనార్టీలను భాగస్వామ్యం చేస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం సాగడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా మైనార్టీల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించి, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, మైనార్టీ సంక్షేమ శాఖను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న గౌరవ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ గారికి, ఉర్దూ భాష మరియు మైనార్టీ సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ చైర్మన్ శ్రీ ఫరూక్ షుబ్లీ గారికి, అలాగే ఆలూరు నియోజకవర్గంలో మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి గారికి మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబిజి గోవింద్ గౌడ్ గారిని టీడీపీ మైనార్టీ మండల అధ్యక్షులు ముల్లా మోయిన్ గారు హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి మైనార్టీ సోదరులంతా అండగా నిలిచి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముల్లా మోయిన్ గారు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ గుర్తింపు లేని జీనియస్ గ్లోబల్ స్కూల్ ని సిజ్ చేయాలి

స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న ఏంఈఓ -1

జెసి కి వినతిపత్రం అందచేసిన ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది , పి ఆర్ ఎస్ వై ఎఫ్ జిల్లా కన్వీనర్ రఘునాథ్



సి బెళగల్, శివసూర్య, ఆగస్టు 10:కర్నూల్ జిల్లా సి బెళగల్ మండలం లో ప్రభుత్వం గుర్తింపు లేకుండా నిర్వహిస్తున్న జీనియస్ గ్లోబల్ స్కూల్ ని సిజ్ చేయాలి జేసీ నూరుల్ ఖమ్మర్ గారికి ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది పి ఆర్ ఎస్ వై ఎఫ్ రఘునాథ్ లు వినతిపత్రం అందచేశారు. ఏ సందర్భంగా వారు మాట్లాడుతూ నుంచి అనుమతులు తీసుకోకుండానే దాదాపు 500 మంది పైగా విద్యార్థులను అడ్మిషన్స్ చేసుకుంటూ తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు వసూలు చేస్తు నిలదోపిడి చేస్తున్నారని అలాగే స్కూల్లో బుక్స్ యూనిఫామ్ షూస్ బెల్ట్ టై తదితర వస్తువులను అమ్ముతూ విద్యను వ్యాపారంగా మార్చారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు స్కూల్ కి ఫైర్ ఎన్వైసీ పొల్యూషన్ ఎన్వోసి ల్యాండ్ ఎన్ఓసి తదితరులు అనుమతులు కూడా లేవని జీనియస్ గ్లోబల్ స్కూల్లో ఇంత జరుగుతున్న ఎంఈఓ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని దీనిని బట్టి చూస్తే ఎంఈఓ లో పాఠశాల యాజమాన్యం దగ్గర ముడుపులు తీసుకుంటున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి కావున ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి జీనియస్ గ్లోబల్ స్కూల్ సీజ్ చేసి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని అలాగే జిల్లాలో ఉన్న మరికొన్ని జీనియస్ గ్లోబల్ స్కూల్లను అనుమతులు లేవని వాటిపై సమగ్రమైన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వారన్నారు. అనంతరం జేసి గారు సానుకూలంగా స్పందించి స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు చరణ్, ప్రసాద్, బాబా తదితరులు పాల్గొన్నారు

## జోరుగా టీడీపీ ఇంటింటి ప్రచారం....

## - సోమల గూడూరు గడపగడపకూ టీడీపీ శ్రేణులు....

- ఇంటింటికీ టీడీపీ.. ప్రజలతో నాయకుల మమేకం...

- గడపగడపకూ టీడీపీ.. సంక్షేమ పథకాలపై అవగాహన కలిగిస్తున్న మండల టిడిపి నాయకుడు జి వెంకటరామిరెడ్డి





నందవరం,శివసూర్య,ఆగస్టు 10 నందవరం మండల పరిధిలోనే సోమల గూడూరు గ్రామంలో సోమవారం జోరుగా టీడీపీ ఇంటింటి ప్రచారం నిర్వహించి టిడిపి ఈ సందర్భంగా జి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది . టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారంగా నిరుపేదలకు ఉద్యోగాలు అందించారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేసినాడని తెలియజేశారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె వెంకటరామిరెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర, కడియాల పెద్దయ్య, మునుస్వామి, తెలుగు వీరేష్, బూత్ కన్వీనర్లు, టిడిపి కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మా ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయండి.!

ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎమ్మెల్యే పార్థసారథికి వినతిపత్రం అందజేత...



ఆదోని శివ సూర్య న్యూస్ ఆగస్టు 10: గత కన్నేళ్లుగా వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ప్రతిపాదికన పనిచేస్తున్న మా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఇప్పటికైనా పరిష్కరించాలని కోరుతూ...ఆదోని నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే పార్థసారథిని కలిసి ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యేను కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చాలాసార్లు మా సమస్యల గురించి విన్నవించిన కూడా స్పందనలేదని ఇప్పటికైనా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వందశాతం గ్రాస్ వేతనం ఇవ్వాలి. భద్రత కల్పించి, విధి నిర్వహణలో మరణించిన కుటుంబానికి ఐదు లక్షలు ఎక్స్గ్రేషియా, ఈపీఎస్ కల్పించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖకాంట్రాక్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## రూ.6 లక్షలతో మంత్రాలయం రామచంద్రనగర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 10:మంత్రాలయం:రామచంద్రనగర్ టవర్ ఏరియాలో రూ. 6 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామపంచాయతీ నిధులతో చేపట్టిన ఈ పనులను టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు వరదరాజులు,క్లస్టర్ ఇన్‌చార్జ్,కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ప్రజల దీర్ఘకాల సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రాకపోకలు సులభతరం అవుతాయని,అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతాయని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం -- ప్రతి వినతిపై సత్వర చర్యలు తీసుకోవాలి

పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఆదోని ఆర్డీవో కె. అరుణ దేవి

ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్ గ్రీవెన్స్ 33




ఆదోని,శివసూర్య,ఆగస్టు 10:ప్రజల సమస్యలను పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కె. అరుణ దేవి తెలిపారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్--పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని వివిధ మండలాల




నుంచి వచ్చిన ప్రజలు భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్స్, వారసత్వ మార్పులు, సామాజిక భద్రతా పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు, ఇతర పరిపాలనా అంశాలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆర్డీవో, అర్జీదారుల సమస్యలను ఓపికగా విని సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రతి ఫిర్యాదును నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పరిష్కరించి, అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ సేవలు సకాలంలో అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ సమర్థవంతమైన వేదికగా ఉపయోగపడుతోందని, ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆర్డీవో తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి వినతిని సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ: వైసిపి నుండి టీడీపీలో చేరిక




మంత్రాలయం ,శివ సూర్య5,ఆగస్టు 10:పెద్దకడబురు మండలంలోని కల్లుకుంట గ్రామం నుంచి వైసీపీకి చెందిన 35 కుటుంబాల నాయకులు,కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రాలయం మండలం మాధవరం టీడీపీ కార్యాలయంలో మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి,యువ నాయకులు ఎన్.రాజారెడ్డి సమక్షంలో చేరికలు జరిగాయి. ఇన్‌చార్జ్ రాఘవేంద్ర రెడ్డి సుందరం,నాగేష్,రవి,ఈరన్న,దేవరాజు,చిన్నన్న తదితరులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు,నియోజకవర్గంలో రాఘవేంద్ర రెడ్డి చేస్తున్న సేవలకు ఆకర్షితులై చేరినట్లు వారు తెలిపారు. టీడీపీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తామని,పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తామని రాఘవేంద్ర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న,సీనియర్ నాయకులు యేసేబు,గ్రామ అధ్యక్షులు నరసింహులు,బీసీ నర్సప్ప,లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## మంత్రాలయం బీజేపీ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డికి పితృవియోగం



మంత్రాలయం:మంత్రాలయం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి గోవిందరెడ్డి కన్నుమూశారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ వి. పార్థసారధి, మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జ్ లక్ష్మన్న,టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి,మాధవరం మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి తదితరులు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోవిందరెడ్డి టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్ర రెడ్డికి బాబాయ్ అవుతారని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. గోవిందరెడ్డి మరణం పార్టీకి,కుటుంబానికి తీరని లోటని అన్నారు.c

## ప్రియాంక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండ. మంత్రి టీజీ భరత్ రూ.20 లక్షల ఆర్థిక సహాయం.



అయిజ (శివసూర్య )రాజమండ్రిలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన వైద్య విద్యార్థిని ప్రియాంక కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి టీజీ భరత్ పరామర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి వెళ్లిన మంత్రి, ప్రియాంక మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రియాంక తండ్రి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 20 లక్షల ఆర్థిక సాయం చెక్కును ప్రియాంక తండ్రికి అందించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ప్రియాంక మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుని, వారికి కఠిన శిక్షలు పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రియాంక చికిత్స పొందిన సమయంలో ఆసుపత్రిలో అయిన వైద్య ఖర్చులతో పాటు, ఆమె మెడికల్ పీజీ సీటుకు సంబంధించిన ఫీజు ఖర్చులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందిస్తామని మంత్రి తెలిపారు. ఈ కష్ట సమయంలో ప్రియాంక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రియాంక కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని, కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాలా తోడుగా ఉంటామని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

## తప్పిపోయిన ఐదేళ్ల బాలుడిని తల్లిదండ్రుల అక్కున చేర్చిన కర్నూలు శక్తి టీం పోలీసులు....



కర్నూలు,శివసూర్య ఆగస్టు 10:కర్నూలు ఆర్టీసీ బస్టాండ్‌లో తప్పిపోయిన ఐదేళ్ల బాలుడిని కర్నూలు శక్తి టీం సిబ్బంది గుర్తించి, సురక్షితంగా తల్లిదండ్రుల హక్కునచేర్చారు. కర్నూలు శక్తి టీం హెచ్‌సీలు 1584 ఎం. మహబూబ్ ఖాన్, 1725 సి. విజయ్ కుమార్‌లు ఆర్టీసీ బస్టాండ్‌లో మూవింగ్ చేస్తుండగా, పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి చెందిన మంగలి ఉమా తన ఐదేళ్ల కుమారుడు ఎం. మంజునాథ్ బస్టాండ్‌లో తప్పిపోయినట్లు తెలిపి సహాయంకోరారు. వెంటనే స్పందించిన శక్తి టీం సిబ్బంది బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో గాలించగా, అలంపూర్ ప్లాట్‌ఫామ్ వద్ద ఏడుస్తూ తిరుగుతున్న బాలుడిని గుర్తించారు. బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చి అప్పగించారు. బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చిన శక్తి టీం సిబ్బందిని అధికారులు అభినందించారు.

## ఎమ్మిగనూరు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జన్మదిన వేడుకలు

ఎమ్మిగనూరు, శివసూర్య, ఆగస్టు 10:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్



జన్మదిన సందర్భంగా పట్టణ అధ్యక్షులు వాల్మీకి దయాసాగర్ ఆధ్వర్యంలోసోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని పూలే అంబేద్కర్ సొసైటీ చిన్నపిల్లల అనాధాశ్రమం నందు పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కురవబడేసాబ్ పట్టణ సీనియర్ నాయకులు శివదాస్ రవి కిరణ్ గారు, చక్ర నాగరాజు , జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు వడ్డే ఉరుకుందు , మల్లికార్జున ఆచారి,19 వార్డ్ ఇంచార్జ్ పట్టణ కోశాధికారి శిల్పి భాస్కర్ గారు, దీజేవీ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి,దీజేవీ పట్టణ అధ్యక్షులు ఉప్పర బండి రాజేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి చేనేత శివ ,పట్టణ ఉపాధ్యక్షులు కాసిం నాయుడు, వెల్డింగ్ వెంకటేష్ ,వడ్డే బజారి మాల మార్కండేయ గార్లు, పట్టణ నాయకులు వడ్డే పెద్దయ్య, వడ్డే మహేష్, బి రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై ప్రజల పూర్తి స్థాయి సంతృప్తి: టీడీపీ నాయకులు



నందవరం, శివసూర్య, ఆగస్టు 10:పూలచింత గ్రామంలో కర్నూలు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్, నందవరం మండలం అధ్యక్షుడు కాశీంవలి, టీడీపీ నాయకులు బండేగురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వంపై ప్రజల పూర్తి స్థాయి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. మహిళలు, విద్యార్థులు, రైతులు, వయో వృద్ధులు, దివ్యాంగులు, ఆటో డ్రైవర్లు, యువకులు ఇలా అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వం చేస్తున్న పనుల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి డోర్ టు డోర్ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల నాయకులు, పూలచింత గ్రామం టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుడోకాన్ కరాటే ఇంటర్నేషనల్ వరల్డ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఎన్నిక




హసన్ పర్తి మండలం ఆగస్టు 10 నేడు ఉమ్మడివరంగల్ జిల్లా బుడోకాన్ కరాటే ఇంటర్నేషనల్ వరల్డ్ రాష్ట్ర సహకార్యదర్శి మాస్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో హనుమకొండ నగరం లో ని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో నేడు బుడోకాన్ కరాటే మాస్టర్ల సమక్షంలో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులు వివరాలు. టెక్నికల్ డైరెక్టర్. పాండా దినేష్ బాబు. అధ్యక్షులు దామెర శంకర్ ఉపాధ్యక్షులు గుండె శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ ఎండి సలీం పాషా సహ కార్యదర్శి రేణు కుంట్ల దుర్గాప్రసాద్ కోశాధికారి పాశం దేవయ్య ఎగ్జిక్యూటివ్ మెంబర్ రియాన్ పాష ఏకగ్రీవంగా ఎన్నికైన ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీకి ఉమ్మడి వరంగల్ అధ్యక్షులు డి. శంకర్ కృతజ్ఞతలు తెలిపారు

## కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై రైల్వే కోడూరులో జైల్ బరో కార్యక్రమం! పోస్ట్ ఆఫీస్ వద్ద ధర్నా రాస్తారోకో, సిఐటియు రైతు సంఘం నాయకుల అరెస్ట్!!



రైల్వే కోడూరు ఆగష్టు 10 కంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం, తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో, ఇండియన్ పోస్టల్ ఆఫీసు వద్ద, ఉదయం పికిటింగు , రాస్తారోకో, జైల్ భరో కార్యక్రమాన్ని సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు సిహెచ్ చంద్రశేఖర్, మాట్లాడుతూ ప్రజా సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలను ముందుకు తీసుకెళ్తూ కార్మికుల హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తున్నదన్నారు. లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులు పోరాడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాడు సాధించిన, 29 కార్మిక చట్టాలను నాలుగు, కోడ్ లుగా మార్చడం,ఉపసంహరించుకోవాలన్నారు.కేంద్రంలోని ప్రధాని, నరేంద్ర మోడీ,8 గంటల పనిని, 12 గంటలకు పెంచడం, రాష్ట్ర ప్రభుత్వం 10 గంటలకు పెంచడం, అన్యాయం అన్నారు.కనీస వేతనాలు చట్టం, మంత్లీ వేజ్ యాక్ట్, మారుస్తున్నారన్నారు. కనీస వేతనం 31,000 ఇవ్వాలన్నారు. విద్యుత్ సరవణ బిల్లు-2025ను ప్రవేశపెట్టడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. సులభతర వ్యాపారం పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.300 మందికి పైగా పనిచేసే కంపెనీల్లో కార్మికులను ఎలాంటి నోటీసు లేకుండా తొలగించే విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. "హైర్ అండ్ ఫైర్"విధానాన్ని,తక్షణమేఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు, సమగ్ర చట్టం చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్స్, కార్మికుల రెగ్యులర్ చేయాలన్నారు. స్కీం వర్కర్లు, అంగన్వాడి, ఆశ, ఆనిమేటర్స్, మధ్యాహ్నం భోజనం, కార్మికులకు, కనీస వేతనం, 26000 ఇవాళ అన్నారు.మహిళా కార్మికుల రక్షణకు, వారి హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకునేంత వరకు ప్రజా ఉద్యమాలు, జైల్ భరో వంటి కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, రాష్ట్ర కమిటీ సభ్యులు, పంది కాళ్ళ మణి, మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పంటలకు సమగ్ర మద్దతు, సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలను ఉపసంహరించుకోవాలని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, రైల్వే కోడూరులో, ప్రభుత్వం నిర్ణయించిన, బొప్పాయి రైతుల 18 రూపాయలు, కొనసాగించాలని, ధర తగ్గించిన దళారులపై, చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు ఓబిలి పెంచలయ్య మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, 200 పనిదినాలు, రోజు కూలి 700 ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి, కనీస వేతనం, సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు, అరెస్టు అయిన వారిలో, సిఐటియు నాయకులు, సిహెచ్ చంద్రశేఖర్, రైతు సంఘం నాయకులు, పందికాళ్ళ మణి, కెవిపిఎస్ నాయకులు. ఓబిలి పెంచలయ్య. ఈ ఆందోళన కార్యక్రమంలో, పాల్గొన్నవారు. సిఐటియు మండల కన్వీనర్, పి. జాన్ప్రసాద్, లింగాలయానాదయ్య, కరతోటి హరి నారాయణ.అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు, ఎస్ శ్రీలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు, ఎన్.రమాదేవి, కోశాధికారి జి. పద్మ, ఏపీఎండీసీ, మంగంపేట మైనింగ్ వర్కర్స్ యూనియన్, అధ్యక్ష కార్యదర్శులు, పులగంటి శ్రీనివాసులు, ముత్యాల శ్రీనివాసులు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, బి రాజశేఖర్, పరమేష్, నరసింహులు, రైతు సంఘం చిట్వేలు మండల నాయకులు, కె.శంకరయ్య, వీఆర్ఏ సంఘం నాయకులు, లక్ష్మీకర్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ స్టార్ మైక్రో ఫైనాల్స్ గోల్డ్ లోన్ బ్రాంచ్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

చిగురుమామిడిలో ఘనంగా బెల్ స్టార్ మైక్రోఫైనాన్స్ గోల్డ్ లోన్ బ్రాంచ్ ప్రారంభోత్సవం..



చిగురుమామిడి/జ:మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బెల్ స్టార్ మైక్రో ఫైనాల్స్ గోల్డ్ లోన్ (ముత్తుట్ ఫైనల్స్)ను మండల కేంద్రంలోని ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చిగురు మామిడి సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ తెలిపారు.చిగురుమామిడిలో ముత్తూట్ ఫైనల్స్ నూతన బ్రాంచ్‌ను సోమవారం అత్యంత ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఆకావరం భవాని శివప్రసాద్,బ్రాంచ్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్,ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజు యాదవ్,క్లస్టర్ మేనేజర్ మహేష్,బ్రాంచ్ మేనేజర్ నక్క మహేందర్ లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భవాని శివప్రసాద్ మాట్లాడుతూ చిగురుమామిడి మండల కేంద్రంలో ముత్తూట్ మైక్రోఫైనాన్స్ గోల్డ్ లోన్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.ఈ నూతన బ్రాంచ్ ద్వారా స్థానిక ప్రజలకు,ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు,చిన్న వ్యాపారులకు ఆర్థిక చేయూత లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలు ఈ ఆర్థిక సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని కోరారు.బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కస్టమర్లకు నమ్మకమైన,వేగవంతమైన ఆర్థిక సేవలు అందించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు.గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని,సులభతరమైన పద్ధతుల్లో రుణాలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.బ్రాంచ్ ప్రతినిధులు అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పోతర్ల శివాంజనేయులు,చెరుకు చిన్నసమ్మయ్య,పోతరవేణి అనిల్ యాదవ్,నాగేల్లి హరీష్,హౌస్ ఓనర్ తిరుపతిరెడ్డి,బ్రాంచ్ ఉద్యోగులు కావ్య,సురేష్ వెంకటేష్,అభిలాష్,గ్రామస్తులు బండ తిరుపతి,అంజిరెడ్డి,బుర్ర సతీష్ గౌడ్,సురుగు సత్యనారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## : గంజాయి నివారణపై అవగాహన సదస్సు




రాజవొమ్మంగి, ఆగష్టు 10: గంజాయి నివారణపై రాజవొమ్మంగి మండలం జడ్డంగి పోలీసు స్టేషన్ పరిధిలోని చిన్నయపాలెం గ్రామంలో మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ ఎన్ సన్యాసినాయుడు, జడ్డంగి ఎస్ఐ చినబాబు ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్తులకు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలంటూ సిఐ ఎన్ సన్యాసినాయుడు మాట్లాడారు గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగంతో యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు కుటుంబాలు, సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. మాదకద్రవ్యాలు రవాణా, విక్రయం, వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. ప్రజలు తమ గ్రామాల్లో అనుమానాస్పదంగా గంజాయి విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామాన్ని గంజాయి రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిన్నయపాలెం గ్రామస్తులు, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## : పర్వతాపురంలో ముత్యాలమ్మ తల్లికి ఆషాఢ సారె ...



చాట్రాయి, -ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి ఆషాఢ సారె సమర్పణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి సంప్రదాయబద్ధంగా సారె, చీరలు తీసుకుని అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. మహిళల సందడి, భక్తిగీతాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ రకాల పూలతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. అనంతరం మహిళలు భక్తిపూర్వకంగా ఆషాఢ సారెను సమర్పించి,తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు.మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకుని సమూహంగా ఆలయానికి చేరుకోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు, యువత, వృద్ధులు సైతం కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామాన్ని కాపాడే అమ్మవారిపై తమకు అపారమైన నమ్మకం ఉందని, అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తి, సంప్రదాయం, మహిళల ఐక్యతకు ప్రతీకగా సాగిన ఈ కార్యక్రమం గ్రామస్థులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిద్దె శివాజీతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

రాజవొమ్మంగి, ఆగష్టు 10 ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు. టి. ఎఫ్ ) ఆవిర్భావ



దినోత్సవాన్ని పురస్కరించుకుని పతాక ఆవిష్కరణ స్థానిక మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో సోమవారం యుటిఎఫ్ మండల అధ్యక్షులు జి. శ్రీను అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కార్యకర్త గౌరవ అధ్యక్షులు మఠం ఉదయ్ గంగ మనోహర్ కుమార్ (ఉదయ్ ) యు.టి. ఎఫ్ జెండాను ఆవిష్కరించారు అనంతరం జిల్లా కోశాధికారి టి.బుజ్జియ్య మాట్లాడుతూ యు టి ఎఫ్ ఆవిర్భావం గురించి,సుదీర్ఘ పోరాటాల గురించి, సాధించిన విజయాలు,అమర జీవుల ఆశయాల గురించి మాట్లాడటం జరిగింది. జిల్లా సహాధ్యక్షులు బీరబోయిన వెంకటలక్ష్మి మాట్లాడుతూ మహిళలు పోరాటాల్లో సైతం పాల్గొనాలని హక్కుల సాధనకు ఎలా పాటుపడతామో తమ బాధ్యతలు కూడా అలానే నిర్వర్తించి అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు జిల్లా కార్యదర్శి పి. రమణ మాట్లాడుతూ హక్కులు అనేవి బిక్షకాదని వాటిని పోరాట మార్గం లోనే సాధించుకోవాలన్నారు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మఠం శాంతిబాబు మాట్లాడుతూ మనం పొందుతున్న ప్రతీ రాయితీ సంఘం సాధించిందేనని, పోరాటాలకు సభ్యుల ఐక్యమత్యమే మహా బలమని అన్నారు మండల ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను మాట్లాడుతూ 1974 ఆగష్టు 10 న యు.టి.ఎఫ్ ఆవిర్భావించిందని, లక్ష మూడువేల సభ్యత్వం కలిగి రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ మొనగాడి సంఘంగా నిరంతరం హక్కుల సాధనకు ఉద్యోగ ఉపాధ్యాయుల ఉద్యమంలో ప్రధాన భూమిక పోషిస్తున్న సంఘం యు.టి.ఎఫ్ అని వ్యాఖ్యానించారు. సుమారు 11 వేల మంది సి పి.ఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులను ఓ. పి ఎస్ ఉద్యోగులుగా ప్రకటించడం పట్ల యు. టి ఎఫ్. కృషి మరువలేనిదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిదంగా ఇటీవల కాలంలో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో మండలం నుండి సుమారు 57 మంది పాల్గొనడం హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. భవిష్యత్ లో రాష్ట్ర, జిల్లా, తాలూకా కేంద్రాలలో జరిగే ఉద్యమ, పోరాటాలకు కార్యక్రమాలకు సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలని తమ సంపూర్ణ మద్దతు తెలియ జేయాలని సభ్యులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొలగాని శ్రీను, కానెం శ్రీను తో పాటు జిల్లా కార్యదర్శి పొట్ట బోయిన రమణ, గౌరవ అధ్యక్షులు మఠం ఉదయ్ గంగ మనోహర్ కుమార్ (ఉదయ్ ), జిల్లా కోశాధికారి, తీగల బొజ్జియ్య, జిల్లా మహిళా సహాధ్యక్షురాలు బీర బోయిన వెంకటలక్ష్మి, జిల్లా కౌన్సిలర్స్ పైడిమల్లి రమేష్ బాబు, మండల కార్యదర్శి రాజబాబు, కొండబాబు, లక్ష్మమ్మ, రాజ్యలక్ష్మి,, పార్వతి, గంగాభవాని, ప్రశాంతి, పుష్పలత, షహనాథ్, రామస్వామి, సింహాచలం, హరిచంద్ర ప్రసాద్, జయలక్ష్మి, తదితరులున్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

రాజవొమ్మంగి, ఆగష్టు 10 విద్యుత్ షాక్‌కు గురై గిరిజన మహిళ మృతి చెందిన విషాద ఘటన



రాజవొమ్మంగి మండలంలో సోమవారం చోటుచేసుకుంది. అమీనాబాద్ పంచాయతీ ఏ.వనకరాయి గ్రామానికి చెందిన పల్లాల మంగాదేవి (38) ఇంటి వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.విద్యుత్ షాక్‌కు గురైన మంగాదేవిని కుటుంబ సభ్యులు వెంటనే జడ్డంగి పీహెచ్‌సీకి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు జడ్డంగి పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నాగార్జున తెలిపారు. విద్యుత్ షాక్ కారణంగానే మంగాదేవి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనపై మంగాదేవి కుటుంబ సభ్యులు రాజవొమ్మంగి విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో విద్యుత్ శాఖ సిబ్బంది ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అలాగేమంగాదేవికి భర్త నాగిరెడ్డి, ముగ్గురు సంతానం రాజా, కీర్తి లావణ్య, సుబ్బారెడ్డి లు ఉన్నారు. వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న మంగాదేవి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.మంగాదేవి మృతి పట్ల ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, టీడీపీ నాయకులు కె. శ్రీనివాస్ రెడ్డి, వేమా చిన్నారావు, ఆవూరి చెల్లారావు తదితరులు సంతాపం తెలిపారు.

## రాహుల్ గాంధీ సభను సక్సెస్ చేసినందుకే నాపై పీడీ యాక్టు పెట్టాలని హరీష్ రావు రాజకీయ కుట్ర చేశాడు



సంగారెడ్డి ప్రతినిధి "2017 సంగారెడ్డి లో రాహుల్ గాంధీ సభ సక్సెస్.. పొలిటికల్ టార్గెట్ జగ్గారెడ్డి " అనే కోణంలో పోలీసులతో నాపై, నా బంధువులపై విచారణ జరిపించారుపీడీ యాక్ట్ తో నన్ను ఏడాది పాటు జైలుకు పంపాలని ప్లాన్ చేశారునాకు అప్పులు ఇచ్చినవారితో కరపత్రాలు వేయించాలని ప్రయత్నాలు చేసి విఫలమయ్యారునేను ఇవ్వాల్సిన డబ్బులను తామే చెల్లిస్తామంటూ స్థానిక ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్ నాయకులు హామీ ఇచ్చారుఇన్నాళ్లు ఈ విషయాలను నాలోనే దాచుకున్నాను.. సంగారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు, మీడియా, ప్రజలకు తెలియాలని బయటపెట్టానుహరీష్ రావును తప్పు పట్టను.. నిందలు వేయను.. సభ సక్సెస్ అయినందుకు కేసీఆర్ సీరియస్ అయితే రాజకీయంగా నన్ను టార్గెట్ చేశాడుఇన్నాళ్లు నా ఆట, పాటలనే చూశారు.. కానీ నా ఆవేదన, బాధలను నేనే అనుభవించాను.. నా భార్యకు సైతం చెప్పలేదుఈ విషయం రాహుల్ గాంధీకి కూడా చెప్పలేదు.. కానీ కార్యకర్తలకు తెలియాలని చెబుతున్నరివెంజ్ పాలిటిక్స్ కు నేను దూరంగా ఉంటాను.. రియల్ పాలిటిక్స్ చేస్తాసంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ ల ముగింపు సమావేశంలో జగ్గారెడ్డి2017 లో సంగారెడ్డి లో రాహుల్ గాంధీ సభ విజయవంతం కావడంతో రాజకీయంగా తనను దెబ్బతీసేందుకు హరీష్ రావు కుట్రలు చేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ బీఎల్ఏల సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు.2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రతిపాదనలు పంపించారని జగ్గారెడ్డి తెలిపారు. అనంతరం ఆ కాలేజీని అప్పటి మంత్రి హరీష్‌రావు సిద్దిపేటకు తరలించారని ఆరోపించారు. సంగారెడ్డికి మెడికల్ కాలేజీ కోసం తాను మూడేళ్లపాటు పోరాటం చేశానని, ఆ ఉద్యమాన్ని అడ్డుకునేందుకు తనపై పోలీసులతో కేసులు పెట్టించే ప్రయత్నాలు జరిగాయని చెప్పారు.2017లో సంగారెడ్డిలో రాహుల్‌గాంధీ సభ నిర్వహించాలని అప్పటి పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తనను కోరారని తెలిపారు. కాంగ్రెస్ నుంచి వలసలను అడ్డుకునేందుకు భారీ సభ నిర్వహించాలని నిర్ణయించి, సుమారు మూడు లక్షల మందితో సభను నిర్వహించామని చెప్పారు. ఇందుకోసం రూ.6.5 కోట్ల అప్పు తీసుకున్నామని, సభ విజయవంతం కావడంతో తనపై రాజకీయ కక్ష మొదలైందని జగ్గారెడ్డి ఆరోపించారు.తనపై అక్రమాస్తులు, భూ వ్యవహారాలకు సంబంధించిన ఆరోపణలపై అప్పటి సిటీ పోలీసు కమిషనర్ మహేందర్ రెడ్డి తో పాటు విజిలెన్స్ విభాగానికి చెందిన ఒక ఐపిఎస్, నలుగురు డీఎస్పీ లు విచారణ జరిపారని, అయితే తన వద్ద అక్రమ ఆస్తులు లేవని విచారణలో తేలిందని చెప్పారు. పటాన్‌చెరులో భూ వ్యవహారాలపై కూడా విచారణ జరిపించారని, ఆ ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయని పేర్కొన్నారు.తనపై 40 పిటిషన్లు వేయించి పీడీ యాక్ట్ కింద జైలుకు పంపాలని ప్రయత్నాలు జరిగాయని జగ్గారెడ్డి ఆరోపించారు. తనకు అప్పులు ఇచ్చిన వారితో ఫిర్యాదులు చేయించేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారని చెప్పారు. అయితే వారు ఫిర్యాదు చేసేందుకు నిరాకరించడం తో ఆ ప్రయత్నం విఫలమైందన్నారు.తనపై ఎలాగైనా పీడీ యాక్ట్ పెట్టాలని అప్పటి హోంమంత్రి మహమూద్ అలీ వద్ద సమావేశం నిర్వహించారని, పోలీసులు కూడా తనపై కేసులు పెట్టడం సాధ్యం కాదని చెప్పడంతో చివరకు పాస్‌పోర్ట్ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపారని పేర్కొన్నారు."నేను ఎన్ని కష్టాలు పడ్డానో నాకు మాత్రమే తెలుసు. రివెంజ్ పాలిటిక్స్ నేను చేయను. ఇప్పటికీ హరీష్‌రావును నేను నిందించడం లేదు. ఆయన తన వ్యూహంలో భాగంగా పని చేశారు" అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.తనపై జరిగిన పరిణామాల గురించి రాహుల్‌గాంధీకి పూర్తిగా తెలియకపోవచ్చని, అయితే సంగారెడ్డి ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలను చెబుతున్నానని జగ్గారెడ్డి అన్నారు.

## మెగా డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్సీపీ నిరసనలు...... కూటమి ప్రభుత్వ భరతం పట్టిన.... భరత్ కుమార్ రెడ్డి తల్లెం....



రైల్వే కోడూరు ఆగష్టు 10 ) తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లో నిర్వహించిన ర్యాలీ లో భాగంగా మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వైఎస్సార్సీపీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా 5వ రోజు చేపట్టిన నిరసనల్లో భాగంగా వైస్సార్సీపీ మాజీ మీరా కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, తల్లెం భరత్ కుమార్ రెడ్డి నల్ల కండువాలు వేసుకొని నిరసన ర్యాలీ సాగించారు..ఈ సందర్భంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ, నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలపై తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో నిరుద్యోగులను వెంటేసుకుని ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు... ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు, నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## " సర్ "లో శిక్షణ కార్యక్రమం. పాల్గొన్న ఇఆర్వో శోభన్ బాబు , ఎంఆర్ఒ కే.అమర్నాథ్




రైల్వే కోడూరు సర్ కార్యక్రమం లో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గం నకు సంబందించిన బిఎల్ ఒ , సూపర్ వైజర్స్ , ఏ ఇ ఆర్ ఒ లు ఈఆర్ఒ శోభనబాబు, పీడీ , డి ఆర్ డి ఒ, ఎం ఆర్ ఒ కే అమర్నాథ్ లు శిక్షణ కార్యక్రమం చేపట్టారు.

## మెట్ పల్లిలో ఓకే కాన్పులో ముగ్గురికి జన్మనిచ్చిన తల్లి



జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం ఆగష్టు 10.మెట్ పల్లి లో ఓకే మహిళ ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు జన్మనిచ్చింది ఇద్దరు ఆడ పిల్లలు ఒక మగపిల్లాడు పుట్టాడు మెట్పల్లి లోని ప్రైవేట్ హాస్పిటల్లో జరిగింది నరేందర్ రాజ్యలక్ష్మి దంపతులకు తొలి సంతానం లో ఇలా ముగ్గురు పిల్లలు పుట్టడం విశేషం ఈ దంపతులు రాజేశ్వర్ రావు పేట గ్రామానికి చెందిన వారు కావడం  తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్టు తెలిపుతు జన్మనిచ్చిన వారిలో మగ బిడ్డ బరువు 1 కేజీ 800 గ్రాములు ఇద్దరు ఆడపిల్లల ఒకొక్కరు  1 కేజీ 500 గ్రాములు బరువుతో ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు జన్మించడం తో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు ప్రస్తుతం తల్లి ముగ్గు పిల్లలు వైద్యుల పర్యవేక్షణలో  ఉన్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపారు.

## రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న కుడికిళ్ల సర్పంచ్  జూపల్లి రఘుపతిరావు



కొల్లాపూర్ ఆగస్టు 10న్యూస్-:కొల్లాపూర్ మండల్ కొల్లాపూర్ తాలూకాలో తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు.జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన కొల్లాపూర్ తాలూకా ముఖ్య లీడర్లు, ఈ సందర్భంగా కుడికిళ్ల సర్పంచ్, జూపల్లి రఘుపతిరావు మాట్లాడుతూ కొల్లాపూర్ తాలూకా ప్రజలకు విజ్ఞప్తి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు మన ప్రియతమ నాయకుడు  జూపల్లి కృష్ణారావు జన్మదినోత్సవం సందర్భంగా నేడు కొల్లాపూర్ ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించబడినది రక్తదానం చేయడం అంటే ఒక ప్రాణాన్ని కాపాడడమే యువకులు ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని మన నాయకుడు జన్మదినని విజయవంతం చేద్దాం అని వారు తాలూకా ప్రజలకు పిలుపునిచ్చారు, అలాగే కుడికిల్ల గ్రామం నుండి కుడికిల్ల సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, బండారి మల్లేష్ యాదవ్, దర్గా స్వామి తదితరులు రక్తదానం చేశారుఈ కార్యక్రమంలో  కుడికిళ్ళ గ్రామ మాజీ నాయకులు తాలూక ప్రజలు యువకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారుబి

## అందరికీ జై భీమ్ లు
## పుల్ల మల్లయ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అంబేద్కర్ యువజన సంఘం

భూపాలపల్లి( టేకుమట్ల )



ప్రతినిధి ఆగస్టు 10:జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల అంబేద్కర్ వాదులకు మేధావులకు ఉద్యోగులకు వివిధ సంఘాల నాయకులకు జై భీమ్ లు.  గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ వాదులకు వివిధ కులాల చెందిన వారికి కుల మతాలకు అతీతంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యత్వాలు 12-8-2026 బుధవారం రోజున అందించడం జరుగుతుంది. వివిధ గ్రామాల్లో ఉన్న మిత్రులు సంఘ నాయకులు అందరూ టేకుమట్ల మండల కేంద్రం కి రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఈ సభ్యత్వాలను అందించడం జరుగుతుందని  తప్పనిసరి సంఘం సభ్యత్వం తీసుకోవాలి అని ఆయన తెలిపారు.  అంబేద్కర్ యువజన సంఘం సభ్యత్వం ఉంటేనే గుర్తింపు తో పాటు అంబేద్కర్ సంఘం ఎన్నికలలో పాల్గొనుటకు  అవకాశం ఉంటది కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోగలరని మనవి

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కాలనీ ఫేస్ -1 లో ఘనంగా బోనాల సంబరాలు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా/ఆగష్టు, 10 జవహర్‌నగర్, చంద్రపురి కాలనీ డివిజన్-2 పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కాలనీ ఫేస్-1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆషాఢ మాస బోనాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కాలనీవాసులు అందరూ ఉత్సాహంగా పాలుపంచుకుని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.ఈ వేడుకల్లో భాగంగా కాలనీ మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో, తలపై బోనాలతో డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల నడుమ ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ వేడుకల్లో కాలనీ వ్యవస్థాపకుడు మంద లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు బుడిద వెంకటేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.సి. శ్రీకాంత్ మాట్లాడుతూ  అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆషాఢ మాస బోనాలు మన తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే అత్యంత పవిత్రమైన పండుగని, ఇలాంటి వేడుకలు కాలనీవాసులందరిలో ఐక్యతను మరింత బలపరుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు ఎం. లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రెటరీ  కుమ్మరి కృష్ణ, కోశాధికారి కత్తర్ల కిరణ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ మూకర రవి, రంగుల హరికృష్ణ,ఉపాధ్యక్షులు: రంగుల శంకర్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు  కోటగిరి.సంతోష్ కుమార్ కార్యదర్శులు  గరడ్ మహిపత్రావు దత్త, చిక్క రఘు, కెమ్మసరం  నగేష్,సహాయ కార్యదర్శులు కెమ్మసరం సుజాత, టి. సుజాత, సుమతి, గౌరవ సలహాదారులు  సిల్వేరి శ్రీకాంత్, కెమ్మసరం చంద్రయ్య, పండుగ సతీష్ యాదవ్,కార్యవర్గ సభ్యులు సి.హెచ్. బస్వరాజు, ఎం. వంశీ, వై. మహేందర్, చట్టు చిరంజీవి, తన్నీరు నాగరాజు, కుంచాల నవీన్ కుమార్, మిత్రా గౌతమ్, ఏ. నాగచారి, ఆర్. చిత్తారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# నీళ్లు ఎక్కడ..? హామీలు ఎక్కడ..?
# రైతుల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం

చిన్నమారు లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద జలదీక్షకు బీజేపీ హెచ్చరిక





చిన్నంబావి ఆగస్టు 10( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్) న్యూస్-:చిన్నంబావి మండలం: పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య తీవ్రంగా విమర్శించారు. ఫేజ్--1 పంప్‌హౌస్‌కు నీళ్లు వచ్చాయని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని, వాస్తవ పరిస్థితుల్లో రైతులకు ఎంతమేర నీరు అందుతోందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఫేజ్--2 పంప్‌హౌస్‌లో కాపర్ వైర్ చోరీకి పాల్పడిన వారిని ఇప్పటివరకు పట్టుకోలేదని, తాను సందర్శించిన ప్రతిసారీ అధికారులను ప్రశ్నిస్తున్నా సమస్య పరిష్కారం కాలేదని మల్లయ్య ఆరోపించారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్న మాటలు కార్యరూపం దాల్చడం లేదన్నారు.ఫేజ్--1 పరిధిలో పెద్దమారూర్, చిన్నమారూర్ ప్రాంతాలకు కాలువ ద్వారా నీరు విడుదల చేస్తే కనీసం రెండు మోటార్లతో సుమారు 15 క్యూసెక్కుల నీరు అందే అవకాశం ఉందన్నారు. నాలుగు పెద్ద మోటార్లు పనిచేస్తే మరింత అధికంగా నీటిని తరలించే అవకాశం ఉన్నప్పటికీ, రైతులకు మాత్రం ఆ స్థాయిలో నీరు అందడం లేదని విమర్శించారు.“200 క్యూసెక్కుల నీరు వెళ్లే కాలువకు 15 క్యూసెక్కుల నీరు కూడా సక్రమంగా అందడం లేదు. రైతులు పంటలను ఎలా కాపాడుకోవాలి?” అని మల్లయ్య ప్రశ్నించారు.బోర్లకు నీరు లేక రైతుల అవస్థలువర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు బోర్లను కిరాయికి తీసుకుని ఎకరాకు సుమారు రూ.2 వేల వరకు ఖర్చు చేసి పంటలను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాలువలకు నీరు వస్తే సాగునీటితో పాటు భూగర్భజలాలు మెరుగుపడి తాగునీటి సమస్య కూడా కొంతవరకు పరిష్కారమవుతుందని పేర్కొన్నారు.చిన్నంబావి మండలంలోని అనేక గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నారని, అయినా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ప్రచారానికే పరిమితమైందని ఆరోపించారు.జూరాల నీటిని విడుదల చేయాలికనీసం జూరాల నుంచి గోపాలదిన్నె రిజర్వాయర్‌కు నీటిని తీసుకొచ్చి రైతులకు విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. జూరాల నీరు కాలువల్లోకి వస్తే సాగునీరు, తాగునీటి సమస్యలకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని అన్నారు.అలాగే వెల్టూరు--గుందిమల్ల లిఫ్ట్ ఇరిగేషన్ కమ్ బ్యారేజీ నిర్మాణాన్ని పూర్తి చేసి, ఆ నీటిని చిన్నంబావి మండలంతో పాటు పరిసర మండలాల రైతులకు కూడా ఉపయోగపడేలా చూడాలని కోరారు. సింగోటం నుంచి గోపాలదిన్నె రిజర్వాయర్‌కు లింక్ ఏర్పాటు చేస్తామని చెప్పిన హామీని కూడా ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.420 హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదుఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను బీజేపీ నాయకులు ప్రశ్నించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు.“420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు సకాలంలో సాగునీరు అందించే హామీని కూడా నెరవేర్చలేకపోయింది. సొంత మండలంలోనే రైతులు నీటి కోసం



అల్లాడుతుంటే ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారో చెప్పాలి” అని మల్లయ్య ప్రశ్నించారు. త్వరలోనే జలదీక్షకు బీజేపీ హెచ్చరికరైతులకు తాగునీరు, సాగునీరు సకాలంలో అందించకపోతే చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద పెద్ద ఎత్తున జలదీక్ష కార్యక్రమం చేపడతామని కురువ చిన్న మల్లయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, పంప్‌హౌస్‌లను పూర్తి సామర్థ్యంతో నడిపించి, జూరాల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెలతాడు చోరీ




ముత్తారం, ఆగస్టు 10 ముత్తారం మండలం లక్కారం గ్రామంలో అర్ధరాత్రి వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెలతాడు చోరీకి గురైన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బర్ల లక్ష్మి (80) ఇంటి బయట నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఈ చోరీకి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మి బయట నిద్రిస్తుండగా, బర్ల మొగిలి తన భార్యతో కలిసి ఇంట్లో నిద్రిస్తున్నాడు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి బయట తలుపులకు బెడం వేసి, బయట నిద్రిస్తున్న లక్ష్మి మెడలో ఉన్న సుమారు రెండు తులాల పుస్తెలతాడును అపహరించి అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు. ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించినట్లు తెలిసింది. చోరీకి పాల్పడిన వ్యక్తుల కోసం పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## నాగార్జునసాగర్‌లో ఘనంగా వరుణ యాగం
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఆగస్టు 10: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పూల బొకేతో స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మంత్రులు ఎమ్మెల్యేలు నాగార్జునసాగర్: రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్‌లో వరుణ యాగం నిర్వహించారు.వరుణ యాగంలో పాల్గొనేందుకు నాగార్జునసాగర్‌కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే  బీర్ల అయిలయ్య  పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.హైదరాబాద్‌లోని ము నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య  ముఖ్యమంత్రిని సాదరంగా ఆహ్వానించారు.విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వరుణ యాగంలో 108 మంది రుత్వికులు, 11 హోమగుండాలతో వేద మంత్రోచ్ఛారణల మధ్య యాగ కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో నీటి వనరులు పుష్కలంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు ఆనందంగా, సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షిస్తూ ఈ యాగాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి, పంటలకు అనుకూలమైన వర్షాలు కురవాలని కోరుకుంటూ నిర్వహించిన వరుణ యాగం ఎంతో భక్తిశ్రద్ధలతో జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులకు సాగునీరు సమృద్ధిగా లభించి పంటలు పండాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జునసాగర్ పర్యటన సందర్భంగా ఆయనకు స్వాగతం పలికి, వరుణ యాగ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం సంతోషంగా ఉందని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు.

## కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఆగస్టు 10 : ఆలేరు మేకపోతుల వెంకట రమణ , బెల్లం కొండ వెంకటేశ్వర్లు కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి లిగత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మ్యానీఫెస్టో లో  గీత కార్మికులకు అనేక హామీలను ఇచ్చి నది, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుంది, వెంటనే గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులిఅమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర సందర్భంగా  ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర సభ కల్లు గీత కార్మిక సంఘం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ముందుగా కల్లు గీత కార్మిక సంఘం లో పని చేసి  అమరులైన  సూదగాని ఎట్టయ్య, బండి బాలరాజు, కోటగిరి మల్లయ్య, సీస బాలరాజు ల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షుడు మేక పోతుల వెంకట రమణ, రాష్ట్ర  కార్యదర్శి బెల్లం కొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గీత కార్మికులకు ఇచ్చే పెన్షన్ 4000 లు ఇవ్వాలని, తాటి చెట్టు పై నుండి పడిపోయి చనిపోయిన కార్మికులకు 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కాటమయ్య రక్షణ కవచాలు ప్రతి గీత కార్మికుడికి ఇవ్వాలని, గీత కార్మికుల సంక్షేమానికి  బడ్జెట్ లో 5000 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి అని, అలాగే నందనం లో ఏర్పాటు చేసిన నీరా ప్రాజెక్టు ను వెంటనే ప్రారంభించాలని , తాటి ఉప ఉత్పత్తులు అయిన తాటి తాంద్ర, పామ్ కోలా, చాక్లెట్ లను ఉత్పత్తి చేయాలని,అలాగే వృత్తిని ఆధునీకరించి  పొట్టి వంగడాలు సృష్టించి ప్రమాదాల నివారణకు తోడ్పాటు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు , ఈ సభలో జిల్లా కార్యదర్శి బోలగాని జయ రాములు, జిల్లా అధ్యక్షుడు  రాగేరు కృష్ణయ్య, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల అధ్యక్షుడు కొరకొప్పుల కిష్టయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ మొరిగాడి చంద్ర శేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు సూదగాని సత్య రాజయ్య, మోరీ గాడి రమేశ్, గణగానీ మల్లేష్, దూసరి మురళి, శర్బనాపురం సర్పంచ్ మోగులగాని నర్సయ్య, సంఘం అధ్యక్షుడు గడ్డ మీది సత్తయ్య, సూదగాని పరుష రాములు, గడ్డమీది నరేష్, రామచంద్రం , కోల కృష్ణ,బండి రాములు, మాటూరి  కృష్ణ మూర్తి కోటగిరి బాలరాజు, బండి పండరి, చంద్ర గిరి బాలయ్య, బండి రాజు,కారే రాజు, బస్ యాత్ర బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 27న ‘శ్రీ గిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి మహత్యం’ సినిమా షూటింగ్ ప్రారంభం



రాజపేట ఆగస్టు 10  :భారీ తారాగణంతో తొలి పాట చిత్రీకరణతో ఘనంగా ప్రారంభం యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని రేణిగుంట సరిహద్దులో నూతనంగా నిర్మించిన సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో స్వామి మహత్యాన్ని, భక్తి--ఆధ్యాత్మికతతో పాటు ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కిస్తున్న శ్రీ గిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి మహత్యం సినిమా షూటింగ్ లోని పాట చిత్రీకరణ ఆగస్టు 27వ తేదీ గురువారం రోజున ఘనంగా ప్రారంభం కానుంది. కనుక సినిమా షూటింగ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని భారీ తారాగణంతో ప్రత్యేకంగా రూపొందించిన పాటను చిత్రీకరించనున్నారు. ఈ పాటతోనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌కు శ్రీకారం చుట్టనున్నారు. పాట చిత్రీకరణ కోసం ప్రత్యేకంగా భారీ సెట్, ఆకట్టుకునే కొరియోగ్రఫీతో పాటు ప్రేక్షకులను అలరించేలా గ్రాండ్ విజువల్స్‌ను సిద్ధం చేస్తున్నారు.కలియుగంలో శ్రీ వేంకటేశ్వర స్వామి మహత్యం, భక్తుల విశ్వాసం, ధర్మం, కర్మ సిద్ధాంతం వంటి అంశాలను ఆసక్తికరమైన కథనంతో ఈ చిత్రంలో ఆవిష్కరించనున్నారు. భక్తి, భావోద్వేగం, వినోదం, ఉత్కంఠ వంటి అంశాల సమ్మేళనంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది.ఈ చిత్రానికి పెద్ది కె. ఈశ్వర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఉమా హర్నాథ్, లు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కథ, మాటలు, రచనకు రవీందర్ అల్వాల్ పనిచేస్తున్నారు. సంగీతాన్ని కిషన్ ఖవాడియా అందిస్తున్నారు.  టైటిల్ లాంచ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించి త్వరలోనే సినిమా ఆడియోకు సంబంధించిన కార్యక్రమాన్ని కూడా నిర్వహించేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది.ఆగస్టు 27న భారీ తారాగణంతో జరిగే తొలి పాట చిత్రీకరణతో ‘శ్రీ గిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి మహత్యం’ సినిమా షూటింగ్ ప్రారంభం కావడంతో చిత్ర పరిశ్రమలోనూ, భక్తుల్లోనూ ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది.భక్తి, మహత్యం, వినోదం కలగలిపిన ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందిస్తుందని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సినిమా ద్వారా ఈ సినిమా ద్వారా  బ్లడ్స్ అండ్ బ్లూమ్ స్కూల్ శశి భూషణ్ లు, సినిమా ద్వారా మాస్టర్ అకుల్, పరిచయం కాబోతున్నారని తెలిపారు. ఈ పాట చిత్రీకరణ దేవాలయ ఆవరణలోనే జరుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ సభ్యులు ఎల్లారెడ్డి బద్రీనాథ్ నాగిరెడ్డి రాఘవేందర్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## యువ సమ్మేళనం జయప్రదం చేయాలని పిలుపు



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 10 ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా 12-08-2026 బుధవారం ఉదయం 10 గంటలకు మక్తల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో యువ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని యువ సమ్మేళన సమితి అధ్యక్షులు వన్నవాడ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా శ్రీ రాక సుధాకర్ హాజరు కానున్నారని తెలిపారు. కావున యువత అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ్ పరివార్ నాయకులు వివిధ ప్రాంతాల యువతతో సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పీకే నరసింహ, మహేష్ సాగర్, కురవలింగం, నరేందర్, బ్యాటరీ రాజు, మంజునాథ్, రాజా గౌడ్, అంజన్ ప్రసాద్, కల్లూరి అంజి, నాగరాజ్, కోల్పూర్ రాము మేస్త్రి, రాహుల్, నరేష్ పాల్గొన్నారు.

## గురుకులాల్లో తల్లిదండ్రుల.. విద్యార్థుల పట్ల వేధింపులు ఆందోళనకరం.. బాధ్యులైన ప్రిన్సిపాల్స్.. ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలి..

టిఇపిఏ వ్యవస్థాపకుడు దార మధు



మంథని, ఆగస్టు 10 రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకుల విద్యాసంస్థల్లో కొంతమంది ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు తమ విధులను విస్మరించి పాఠశాలలను సొంత జాగీర్లుగా భావిస్తూ వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయని తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ (టిఇపిఏ) వ్యవస్థాపకుడు దార మధు అన్నారు. తల్లిదండ్రులు మరియు విద్యార్థులతో అమర్యాదగా ప్రవర్తించడం, అనవసరంగా ఇబ్బందులకు గురిచేయడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత కలిగిన అధికారులు, ఉపాధ్యాయులు తమ అధికారాలను దుర్వినియోగం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని దార మధు కోరారు. గురుకులాల్లో వేధింపులు, నిర్లక్ష్యం, దురుసు ప్రవర్తనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, తల్లిదండ్రులు, విద్యార్థులు చేస్తున్న ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను, తల్లిదండ్రులను వేధిస్తున్నట్లు విచారణలో తేలిన ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులపై శాఖాపరమైన విచారణ నిర్వహించి, అవసరమైతే సస్పెన్షన్, ఉద్యోగాల నుంచి తొలగింపు సహా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. గురుకుల విద్యాసంస్థలు విద్యార్థుల అభివృద్ధికి కేంద్రాలుగా నిలవాలే తప్ప భయాందోళనలకు నిలయాలుగా మారకూడదన్నారు. విద్యార్థుల, తల్లిదండ్రుల సమస్యలను గౌరవంగా విని పరిష్కరించే విధంగా గురుకులాల్లో బాధ్యతాయుతమైన వాతావరణాన్ని కల్పించాలని దార మధు కోరారు.

## ఛాంపియన్‌షిప్--2026లో నార్పల ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినుల ప్రతిభ..!

వాలీబాల్‌లో విజేతగా.. హాకీలో రన్నరప్‌గా.. అథ్లెటిక్స్‌లోనూ సత్తాచాటిన నార్పల విద్యార్థినిలు:-

శింగనమల:-ఆగష్టు 10: శింగనమల మండలం పెరవలి గ్రామంలో ఘనంగా నిర్వహించిన అనంతపురం స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్-- 2026లో నార్పల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. శింగనమల నియోజకవర్గ స్థాయి అండర్--14 ఫైనల్స్‌కు ముఖ్య



అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ విజేతలకు గోల్డ్ మెడల్స్ అందజేశారు.7వ తరగతి విభాగంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో నార్పల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల జట్టు విజేతగా నిలిచింది.అలాగే కబడ్డీ పోటీల్లో బి.పప్పూరు జట్టు విజేతగా నిలిచి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చింది.అదేవిధంగా నిర్వహించిన ఫుట్‌బాల్,హాకీ, అథ్లెటిక్స్ పోటీల్లోనూ నార్పల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. ఫుట్‌బాల్‌లో విజేతగా నిలవగా, హాకీ పోటీల్లో రన్నరప్‌గా నిలిచారు.అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల పరుగుపందెంలో మూడో స్థానం,డిస్కస్ త్రోలో మూడో స్థానం సాధించి తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. వరుస విజయాలతో విద్యార్థినులు అందరి ప్రశంసలు అందుకున్నారు.క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,భవిష్యత్తు లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.క్రీడల్లో విద్యార్థినులను ప్రోత్సహిస్తూ శిక్షణ అందిస్తున్న పీఈటీ, ఉపాధ్యాయులు,విజేత విద్యార్థినులను పాఠశాల సిబ్బంది,తల్లిదండ్రులు అభినందించారు.

## తిమ్మాపురం గంగానమ్మ అమ్మవారికి ఆషాడం సరే సమర్పించిన భక్తులు




గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 10 ద్వారకా తిరుమల మండలం తిమ్మాపురం గ్రామ దేవత శ్రీ గంగానమ్మ అమ్మవారికి, ఆషాడ మాసం సందర్భంగా, గ్రామ ,మహిళలు, ఆడపడుచులు అందరూ, సాంప్రదాయబద్ధంగా, అనేక రకాల పిండి వంటలు, చీరా సారే,తో ఆషాడ మాస సారె సమర్పించారు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో, గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులు, ఆచంట వీర



వెంకట కృష్ణారావు గంటా విజయ్ కుమార్ బాబ్జి గ్రామ నీటి సంఘం అధ్యక్షులు ఆచంట సోమకేశ్వరరావు గ్రామ పెద్దలు, బోళ్ల రామారావు సాయి అన్న నాగేశ్వరరావు ఆచంట సత్యనారాయణ వడ్లమూడి సోమ సుందరం మండల ఐటీడీపి అధ్యక్షులు ఏపూరి కిషోర్ గంట ఇందిరా దేవి ఆచంట బేబీ శారద,పోలిన వరలక్ష్మి మల్లాది మల్లేశ్వరి గఅధిక సంఖ్యలో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మొగల్తూరు మండల చిరంజీవి యువత అధ్యక్షులుగా లక్కు బాబి

ఆగస్ట్ 10 ప్రతినిధి మొగల్తూరు మండల చిరంజీవి యువత అధ్యక్షునిగా లక్కు బాబి ఉపాధ్యక్షులుగా మై ల బ త్తు ల రాంబాబు నియమితులైనట్లు పశ్చిమగోదావరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు కోపల్లి శ్రీనివాస్ తెలిపారు ఇటి. వల జరిగిన నర్సాపురం నియోజకవర్గ చిరంజీవియు వత సమావేశంలో బాబి సేవలను గుర్తించి అభిమానులు అభిప్రాయం మేరకు ఏకగ్రీవం నియమించమన్నారు ఆగస్టు 22 చిరంజీవి పుట్టినరోజు పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమ లు చెయ్యనున్నట్లు బ బాబి తెలిపారు

## భీమవరం కలెక్టరేట్ వద్ద స్పందన లో ప్రజలు సమస్యలు రైతులు సమస్యలు పెన్షన్లు పత్రాలు స్వీకరణ కార్యక్రమం.

భీమవరం ఆగస్టు 10 . భీమవరం నియోజకవర్గ భీమవరంలో కలెక్టరేట్ వద్ద ఈరోజు కలెక్టర్ మరియు స్థానిక



ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఉన్నతాధికారులు అందరు కూడా ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల యొక్క విన్నపాలను అర్జీలను స్వీకరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తక్షణమే ఉన్నతాధికారుల సమక్షంలో పరీక్షించే తక్షణమే న్యాయం చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈరోజు భీమవరం నియోజకవర్గ భీమవరం మండలం కోమటి తిప్ప నార్త్ పంచాయితీ గ్రామములో నివాసముంటున్న ఇరుసుమండ ఆనందరావు/? వారి భార్య రూతమ్మ లకు 15 సంవత్సరాల క్రితం ఒక



బాబు అంగవైకల్యంతో పుట్టడంతో ఆ బాబు విషయంలో అనేక హాస్పిటల్లో చూపించడం జరిగింది . కొందరు అధికారులు కూడా బాబు విషయంలో ఆలోచన చేస్తూ ఉన్నారు . అందులో భాగంగా ఈరోజు స్పందన కార్యక్రమంలో ఆనందరావు భార్య రూత అమ్మ మరి భార్య భర్తలు ఇద్దరూ కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు ను సంప్రదించి నా కుమారుడు నడచుటకు ఆరోగ్యపరంగా మీ సహాయ సహకారాలు అందించగలరని వినతి పత్రాన్ని అందజేశారు.

# తెలంగాణ రాష్ట్ర బాస్ డిజిపి సీపీ ఆనంద్ పోలిస్ అధికారి జిల్లా పోలీస్ అధికారులకు పంపిన పైళ్లతో పోలీసుల ఆటలాటా?

### డీజీపీ కార్యాలయం నుంచి వచ్చిన లేఖల గతి ఏమిటి.. జిల్లా స్థాయిలోనే నిలిచిపోతున్న దరఖాస్తులపై పెరుగుతున్న ప్రశ్నలు




ఆసిఫాబాద్ జిల్లా, మంచిర్యాల జిల్లా, ఆగస్టు 10,హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయానికి తప్పుడు సమాచారం అందించిన అధికారులపై, అలాగే అక్రమ కేసులు నమోదు చేశారని ఫిర్యాదుదారులు పేర్కొంటున్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని సమర్పిస్తున్న దరఖాస్తుల విషయంలో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. డీజీపీ కార్యాలయం నుంచి సంబంధిత జిల్లా ఎస్పీ కార్యాలయాలకు, రామగుండం పోలీసు కమిషనర్ కార్యాలయానికి లేఖలు పంపుతున్నప్పటికీ, వాటిపై క్షేత్రస్థాయిలో వాస్తవంగా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? ఆ ఫైళ్ల ప్రస్తుత స్థితి ఏమిటి? అనే అంశాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి.డీజీపీ కార్యాలయం నుంచి సంబంధిత అధికారులకు పంపిన లేఖలు క్షేత్రస్థాయికి చేరిన అనంతరం వాటిని ఎవరి వద్దకు పంపారు? విచారణ బాధ్యతలను ఏ అధికారికి అప్పగించారు? ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై ఎవరిని విచారించారు? ఏయే రికార్డులను పరిశీలించారు? విచారణ పూర్తయిన అనంతరం ఉన్నతాధికారులకు ఎలాంటి నివేదిక సమర్పించారు? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు అందడం లేదని దరఖాస్తుదారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉన్నతాధికారుల కార్యాలయం నుంచి వచ్చిన లేఖలు కింది స్థాయిలో ఏ దశలో ఉన్నాయో తెలుసుకునే పరిస్థితి లేకపోవడంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒక ఫిర్యాదు ఉన్నతాధికారుల కార్యాలయానికి చేరిన తర్వాత దానిని సంబంధిత విభాగానికి పంపడం మాత్రమే కాకుండా, దానిపై చేపట్టిన చర్యలను అధికారికంగా నమోదు చేయడం, అవసరమైతే విచారణాధికారిని నియమించడం, సంబంధిత వ్యక్తుల నుంచి వివరణలు తీసుకోవడం, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించడం, విచారణ పూర్తయిన అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించడం వంటి ప్రక్రియ కొనసాగాల్సి ఉంటుంది. అయితే తమ దరఖాస్తులపై ఏం జరిగింది? ఏ అధికారి విచారణ చేశారు? ఎవరిని ప్రశ్నించారు? ఏ పత్రాలను పరిశీలించారు? చివరకు ఏ నిర్ణయం తీసుకున్నారు? అనే వివరాలు తెలియడం లేదని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు.మరోవైపు సమాచార హక్కు చట్టం ద్వారా సంబంధిత ఫిర్యాదులు, కేసులు, విచారణలు, దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను కోరినప్పటికీ పూర్తి సమాచారం అందకపోతే పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని ప్రజలు అంటున్నారు. ఒక ఫిర్యాదుపై విచారణ జరిగినట్లయితే దానికి సంబంధించిన అధికారిక నమోదు, విచారణాధికారి వివరాలు, సంబంధిత ఉత్తర్వులు, ఉన్నతాధికారులకు పంపిన నివేదిక వంటి అంశాలకు సంబంధించిన రికార్డులు ఉండాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. రికార్డులు ఉన్నట్లయితే వాటి ఆధారంగా ఫిర్యాదుపై వాస్తవంగా ఏం జరిగిందో స్పష్టమవుతుందని చెబుతున్నారు.ప్రత్యేకంగా డీజీపీ కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ కార్యాలయాలకు లేదా రామగుండం పోలీసు కమిషనర్ కార్యాలయానికి పంపిన లేఖల విషయంలో "ఫైలు ఎక్కడ ఉంది? ఎవరి వద్ద ఉంది? దానిపై ఇప్పటివరకు ఏం జరిగింది?" అనే ప్రశ్నలు ముందుకు వస్తున్నాయి. ఒక ఫైలు కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి వెళ్లిన ప్రతి దశకు సంబంధించిన నమోదు ఉంటే, దాని ఆధారంగా ఫైలు ప్రయాణాన్ని గుర్తించడం సాధ్యమవుతుందని ప్రజలు అంటున్నారు. అలాంటి రికార్డులను పరిశీలిస్తే అసలు పరిస్థితి వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.ఫిర్యాదు చేసిన వ్యక్తికి తన దరఖాస్తుపై విచారణ జరుగుతోందా లేదా అనే విషయం కూడా తెలియకపోతే, సంబంధిత ప్రక్రియపై విశ్వాసం దెబ్బతినే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కేసును పూర్తిస్థాయిలో పరిశీలించకుండా కేవలం పై అధికారులకు నివేదిక పంపుతున్నారా? లేక వాస్తవంగా క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహిస్తున్నారా? అన్నది స్పష్టం కావాల్సి ఉందని వారు కోరుతున్నారు. విచారణ జరిగితే దానికి ఆధారాలు ఏమిటి? ఎవరెవరి వాంగ్మూలాలు నమోదు చేశారు? ఏ రికార్డులను పరిశీలించారు? అనే అంశాలను సంబంధిత అధికారులు స్పష్టంగా నమోదు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో డీజీపీ కార్యాలయం నుంచి సంబంధిత జిల్లాలకు పంపుతున్న ప్రతి ఫిర్యాదుపై నిర్దిష్ట కాలపరిమితిలో చర్యలు తీసుకునేలా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను గుర్తించి వాటి ప్రస్తుత స్థితిపై నివేదిక తెప్పించాలని, విచారణ పూర్తయిన కేసుల్లో నిబంధనల మేరకు దరఖాస్తుదారులకు అందించాల్సిన సమాచారాన్ని అందించాలని డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా డీజీపీ కార్యాలయం నుంచి పంపిన లేఖలపై క్షేత్రస్థాయిలో ఏ చర్యలు తీసుకున్నారో ఉన్నతాధికారులు స్వయంగా సమీక్షించాలని ప్రజలు కోరుతున్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరిగితే దానికి బాధ్యులెవరో రికార్డుల ఆధారంగా నిర్ధారించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఉన్నట్లు విచారణలో తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.మొత్తంగా డీజీపీ కార్యాలయం నుంచి పంపిన లేఖలు కిందిస్థాయి కార్యాలయాలకు చేరిన తర్వాత వాటి ప్రయాణం ఎక్కడ ముగుస్తోంది? ఫిర్యాదులపై నిజంగా సమగ్ర విచారణ జరుగుతోందా? ఉన్నతాధికారులకు పంపుతున్న నివేదికల్లో వాస్తవ పరిస్థితులు ప్రతిబింబిస్తున్నాయా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. ఈ అంశాలపై తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీపీ ఆనంద్ తక్షణమే దృష్టి సారించి, సంబంధిత ఫైళ్లను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమగ్ర విచారణకు ఆదేశించి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఉన్నట్లు తేలిన అధికారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గోపగోని నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా గట్టు రామచంద్రం గౌడ్ జన్మదిన వేడుకలు



మానకొండూర్ ఆగస్టు 10 ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డి : మానకొండూర్ మండల కేంద్రంలో మానకొండూరు నియోజకవర్గం గౌడ సంఘం ఇంచార్జ్ గోపగోని నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో బీ ఆర్ఎస్ నాయకులు, గౌడ సంగం జాతీయ అధ్యక్షులు గట్టు రామచంద్రం గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా



నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసిస్వీట్లు పండ్లు పంచిపెట్టారు, రామచంద్రంగౌడ్ నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా నియోజకవర్గ గౌడ సంఘం ఇన్చార్జి గోపగోని నవీన్ గౌడ్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్యాల రాములు గౌడ్ గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్ మొగలి గౌడ్ రాహుల్ గౌడ్ రాంబాబు విజయ్ గౌడ్ రమ్య గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## రూ.22 లక్షల దుర్వినియోగం కలకలం.. బాధ్యత ఎవరిది..?

" నాకు ఎలాంటి సంబంధం లేదు..

సమగ్ర విచారణ జరిపి నిజాలు తేల్చాలి" --- నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు..

మరోవైపు, సంఘం లావాదేవీల్లో ప్రతి రూపాయి అధ్యక్షుల

అనుమతితోనే జరిగిందని ఆరోపణలు సీఈఓ రామారావు చెబుతున్నాడు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆగష్టు 10 ప్రతినిధి మరోపక్క పిఎసిఎస్ వైస్ చైర్మన్ మరియు కొందరు సంఘ సభ్యులు ప్రెస్ మీట్ లు పెట్టి రైతుల సొమ్ము రికవరీ చేయాలని పట్టుబడుతున్నారు... అశ్వాపురం –నెల్లిపాక:నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. సుమారు రూ.22 లక్షల మేర నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వెలువడటంతో సంఘం వ్యవహారాలపై రైతుల్లో ఆందోళన నెలకొంది.ఈ వ్యవహారంపై పీఏసీఎస్ అధ్యక్షుడు స్పందిస్తూ.. "ఈ దుర్వినియోగంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి" అని కోరుతున్నట్లు తెలిపారు. మరోవైపు, సంఘం లావాదేవీల్లో ప్రతి రూపాయి అధ్యక్షుల అనుమతితోనే జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎవరికి వారు ప్రెస్‌మీట్లు.. రైతుల్లో అయోమయంమరోవైపు పీఏసీఎస్ వైస్ చైర్మన్‌తో పాటు కొందరు సంఘ సభ్యులు కూడా ప్రెస్‌మీట్లు నిర్వహిస్తూ రైతుల సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఒకవైపు "నాకు సంబంధం లేదు.. బాధ్యతంతా సీఈఓదే" అనే వాదన వినిపిస్తుండగా.. మరోవైపు "లావాదేవీలు అధ్యక్షుల అనుమతితోనే జరిగాయి" అనే ఆరోపణలు తెరపైకి రావడంతో అసలు బాధ్యత ఎవరిది అన్న ప్రశ్నకు సమాధానం లేకుండా పోతోంది. "నిజం బయటకు రావాలి.. బాధ్యులెవరో తేలాలి" ఈ వ్యవహారంపై ఎవరికి వారు తమ వాదనలను వినిపిస్తూ పత్రికల ముందుకు వస్తుండటంతో నెల్లిపాక సొసైటీ రైతులు మాత్రం అసలు ఏం జరుగుతుందో తెలియక అయోమయంలో ఉన్నారు."సొసైటీ సొమ్ము ఎవరి సొమ్మూ కాదు.. అది రైతుల నమ్మకం. ఆ నమ్మకానికి లెక్క చెప్పాల్సిందే."రైతుల సొమ్ముకు సంబంధించిన వ్యవహారం కావడంతో పూర్తిస్థాయి, పారదర్శక విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని రైతులు కోరుతున్నారు. నిధులు ఎక్కడికి వెళ్లాయి? ఎవరి అనుమతితో లావాదేవీలు జరిగాయి? అక్రమం జరిగితే బాధ్యులెవరు? అనే ప్రశ్నలకు విచారణ ద్వారా స్పష్టత రావాల్సి ఉంది."ప్రెస్‌మీట్లతో నిజం తేలదు.. రికార్డులతోనే నిజం బయటపడుతుంది."ప్రస్తుతం ఈ వ్యవహారం నెల్లిపాకలో చర్చనీయాంశంగా మారింది. ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య సహకార సంఘంలో అసలు కథ ఏమిటన్నది అధికారిక విచారణతోనే తేలాల్సి ఉంది. మరి ముందు ముందు రోజుల్లో ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందో.. రైతుల సొమ్ముపై జరుగుతున్న ఈ వివాదానికి తెర ఎప్పుడు పడుతుందో వేచి చూడాల్సిందే.

## దమ్మపేటలో ఘనంగా జైల్ భరో - కేంద్ర ప్రభుత్వ విధానాలపై రాస్తారోకో



అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 10 :మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు నిరసనగా దమ్మపేటమండల కేంద్రంలో జైల్ భరో కార్యక్రమం విజయవంతమైంది.సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక జయలక్ష్మి థియేటర్ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు అధ్యక్షతన జరిగిన సభలో ఎస్ కే యం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ లక్ష్మీనారాయణ, మాస్ లైన్ పండూరు వీరబాబు మాట్లాడారు. కేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, మతోన్మాద విధానాల వల్ల ప్రజా సమస్యలు రోజురోజుకు పెరిగి ప్రజలు భరించలేని పరిస్థితికి చేరుకున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే కార్మిక, కర్షక, కష్టజీవులు ఐక్యమై మోడీని గద్దె దించడం ఖాయమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, సిఐటియు మండల నాయకులు కవులూరి రామకృష్ణ, శారద, రజని, శ్రీలత, జ్యోతి, సత్యవతి, జయ, విజయలక్ష్మి, రామలక్ష్మి, వజ్రమ్మ, బత్తుల శ్రీను, రైతు సంఘం నాయకులు కేశవరావు, అప్పారావు, పిల్లి నాయుడు, శోభన్ బాబు, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.'

# అశ్వారావుపేటలో కాంగ్రెస్‌కు భారీ షాక్ - పలు కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక



అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 10 : అశ్వరావుపేట మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. సాధారణంగా ఇతర పార్టీల నుంచి అధికార పార్టీలోకి చేరికలు ఉంటాయి. కానీ అశ్వారావుపేటలో దీనికి పూర్తి భిన్నంగా జరిగింది.అధికార పార్టీని వీడి కావడిగుండ్ల, కాలానికి చెందిన సుమారు పలు కుటుంబాలు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే బాగున్నామని అన్నారు. మళ్లీ కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా, మెచ్చా నాగేశ్వరావును శాసనసభ్యులుగా చేసుకునేందుకు కష్టపడతామని తెలిపారు.మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ ఎప్పటికైనా పల్లెలు బాగుండాలంటే గులాబీ జెండానే ఎగరాలని అన్నారు. నమ్మించి మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అయితే, తెలంగాణ ప్రజలను గుండెల్లో పెట్టుకున్న పార్టీ బిఆర్ఎస్ అని పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణను బంగారంలా తీర్చిదిద్దామని, నేడు కాంగ్రెస్ పరిపాలనలో అభివృద్ధి అటకెక్కిందని విమర్శించారు.



వారు కేవలం సంపాదించుకునే పనిలోనే ఉన్నారని, రెండు సంవత్సరాలు గడుస్తున్నా నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని అన్నారు. తాను శాసనసభ్యులుగా ఉన్న సమయంలో తెచ్చిన పనులను సైతం పూర్తి చేయలేని దుస్థితిలో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలిపారు.పట్టణాల నుంచి పల్లెల దాకా ఒకటే మాట - మళ్లీ కెసిఆర్ రావాలని అంటున్నారని, ఉదాహరణకు నేడు మారుమూల ప్రాంతంలో ఒకేసారి అధికార పార్టీని కాదని బిఆర్ఎస్ పార్టీలో చేరడమేనని అన్నారు. పార్టీని మరింత బలంగా చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, మిగిలిన రెండు సంవత్సరాలు ప్రతి బిఆర్ఎస్ కుటుంబ సభ్యుడిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే భవిష్యత్తులో బుద్ధి చెప్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పిటిసి జూపల్లి రమణారావు, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్ రెడ్డి, యుఎస్ ప్రకాశ్ రావు, సంక ప్రసాద్, కలపాల బాబురావు, ఉప సర్పంచ్ పాకనాటి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ నారం రాజ్ శేఖర్, సంకుల స్వరూప, శ్రీదేవి, ఏలేటి పార్వతి, కలపాల సురేష్, ఆసిఫ్, ఆరేపల్లి రాంబాబు, చిప్పనపల్లి శ్రీను, ధర్మా, లింగంకుంట కృష్ణ, బుజ్జి బాబు, అలా లింగేశ్వర రావు, ఆకుల శ్రీను, చిన్నంశెట్టి రాంబాబు, వార్డు మెంబర్ సురేష్, నారాయణ, జజ్జూరపు రాంబాబు, దుర్గా రావు, నార్లపాటి వెంకన్న బాబు, నందికొల్ల వెంకన్న బాబు, తుంపాటి రమేష్, నార్లపాటి వెంకటేశ్వరరావు, దిలీప్, అమీర్, నార్లపాటి బన్ను, నార్లపాటి ప్రదీప్, నాగు, ప్రేమ కుమారి తదితరులు పాల్గొన్నారు.





# పత్రికా స్వేచ్ఛని అణిచివేసే ప్రయత్నాలు సహించం.....

- కలం కదిలితే.. అవినీతి,అక్రమాలు జడవాల్సిందే..
- జర్నలిస్టుల గొంతు నొక్కొద్దు
- జర్నలిస్టులను టార్గెట్ చేస్తే ఊరుకునేది లేదు
- మండలంలోని జర్నలిస్టులంతా

ఐక్యంగా నిలబడి పత్రికా స్వేచ్ఛ కోసం పోరాడతాం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్తంభంగా ప్రజల తరపున ప్రశ్నించే కీలక బాధ్యతను నిర్వహిస్తోందని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఛ) కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ పరిధిలో పత్రికా స్వేచ్ఛ కి రక్షణ ఉందని అశ్వాపురం మండల జర్నలిస్టులు పేర్కొన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు నిర్వహించే విలేకరుల సమావేశాల్లో వారు వెల్లడించిన అభిప్రాయాలను ప్రజలకు చేరవేయడం జర్నలిస్టుల వృత్తి బాధ్యతలో భాగమన్నారు.విలేకరుల సమావేశంలో ఎవరు ఏం మాట్లాడారో వాస్తవాల ఆధారంగా వార్తగా రాయడమే తప్ప, జర్నలిస్టులు స్వతహాగా ఊహించుకుని వార్తలు సృష్టించరని స్పష్టం చేశారు.వార్తల్లో వాస్తవ దోషం ఉంటే వివరణ ఇవ్వాలి.....

### విలేకరులను ఒత్తిడికి గురి చేయటం సరికాదు...

వార్తలో వాస్తవ దోషం ఉంటే వివరణ ఇవ్వాలి.కానీ వార్త రాసిన జర్నలిస్టుపై ఒత్తిడి తీసుకురావడం సరికాదని అన్నారు.ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలు, అధికారుల నిర్లక్ష్యం, బాధితుల గోడును వెలుగులోకి తీసుకురావడంలో మీడియా ఎన్నో సందర్భాల్లో కీలక పాత్ర పోషించిందన్నారు.కలం ప్రశ్నించినప్పుడు వ్యవస్థ సమాధానం చెప్పాలి.. కలాన్ని ప్రశ్నించడం ద్వారా సమస్య పరిష్కారం కాదని పేర్కొన్నారు.వార్తలపై అభ్యంతరాల పేరుతో జర్నలిస్టులపై ఫిర్యాదులు చేయడం, ఒత్తిళ్లు తీసుకురావడం పత్రికా స్వేచ్ఛాన్ని హరించే చర్యలుగా భావిస్తున్నామని తెలిపారు.వార్త నచ్చకపోతే ఖండన ఇవ్వడానికి, తమ వాస్తవాలను ప్రజల ముందు ఉంచడానికి ప్రతి ఒక్కరికీ అవకాశం ఉందన్నారు.

### సమస్య వస్తే ఐక్యంగా పోరాడుతాం....

జర్నలిస్టుల గొంతు నొక్కడం కాదు.. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడమే పాలకుల బాధ్యత అని మండలంలోని ఏ జర్నలిస్టు కైనా ఏ సమస్య వచ్చినా ఐక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు.ప్రజా ప్రయోజనాల కోసం నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా తమ వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తారని తెలిపారు.ఒక జర్నలిస్టుపై అనవసర ఒత్తిడి వచ్చినా అశ్వాపురం మండలంలోని జర్నలిస్టులంతా ఐక్యంగా నిలబడి పత్రికా స్వేచ్ఛాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని ప్రకటించారు.జర్నలిస్టును ఆపితే ఒక వార్త ఆగవచ్చు కానీ ప్రజల ప్రశ్నలను ఆపలేరు అని స్పష్టం చేశారు.పత్రికా స్వేచ్ఛ నీ గౌరవించడం అంటే కేవలం జర్నలిస్టుల హక్కును గౌరవించడం కాదని, ప్రజలకు నిజం తెలుసుకునే హక్కును గౌరవించడమేనన్నారు.కలం ఆగదు.ప్రశ్న ఆగదు.ప్రజల కోసం పత్రికా స్వరం కూడా ఆగదని అశ్వాపురం మండల వ్యాప్తంగా ఏ జర్నలిస్టు కైనా ఇబ్బందులు తలిపితే మండల వ్యాప్తంగా ఉన్న అన్ని క్లబ్ లోని జర్నలిస్టులు ఐక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు రాజేందర్ వెలమ, మహేష్ ,చలపతి రావు,కల్లూరు నరసింహారావు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.పత్రికా స్వేచ్ఛని అణిచివేసే ప్రయత్నాలు సహించం.....

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.